



PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 79, పేజీలు - 08

శనివారం, ఆగష్టు 23, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD








## చైనాలో కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి

2లో..



## గాజాలో తీవ్ర కరవు నెలకొంది

2లో..



## గాజాపై ఇజ్రాయెల్ గురి

2లో..




## స్పేస్ స్టేషన్ నమూనాను ఆవిష్కరించిన ఇస్రో

2లో..

## హైకోర్టులో కేసీఆర్, హరీష్‌లకు

# చుక్కెదురు

### - ఉత్తర్వులు ఇవ్వలేమన్న కోర్టు

- కాళేశ్వరం నివేదికపై కేసీఆర్, హరీశ్ కు ఎదురుదెబ్బ
- పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ
- మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరదని స్పష్టం చేసిన హైకోర్టు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం కమిషన్‌పై విచారణ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి హరీశ్ రావులకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరంపై తెలంగాణ ప్రభుత్వం నియమించిన పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాలు చేస్తూ కేసీఆర్, హరీశ్ రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. వీటిపై గురువారం నాడు తెలంగాణ హైకోర్టులో వాదోపవాదనలు జరిగాయి. ఈక్రమంలో కోర్టు శుక్రవారం తీర్పు వెల్లడించింది. కేసీఆర్, హరీష్ రావులు కోరిన మధ్యంతర ఉత్తర్వుల పిటిషన్‌ను హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలో ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును అసెంబ్లీలో పెట్టేందుకు 6 నెలల గడువు ఉందని ఈ సందర్భంగా కోర్టుకు తెలిపారు. ఘోష్ రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టి చర్చించిన తరువాతనే తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది. కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ ఎమ్మెల్యేలు కనుక, ఈ కమిషన్ రిపోర్టు మీద అసెంబ్లీలో చర్చించిన తర్వాతే తగు చర్యలుంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.ఈ క్రమంలో కోర్టు దీనిపై స్పందిస్తూ పూర్తి కౌంటర్ దాఖలు చేయాలని ఏజీకి ఆదేశాలు జారీ చేసింది. అలానే కేసీఆర్, హరీష్ రావులకు ఈ రిపోర్ట్ మీద మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను మరో నాలుగు వారాలకు వాయిదా వేసింది. కోర్టు తీర్పు నేపథ్యంలో పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును అసెంబ్లీలో ఎప్పుడు చర్చకు పెడతారనే దానిపై ఆసక్తికర చర్చ మొదలైంది. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. దీన్ని పరిశీలించిన తెలంగాణ కేబినెట్, పీసీ ఘోష్ కమిషన్ నివేదకు ఆమోదముద్ర వేసింది. అలానే దీనిని అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. ఈ క్రమలోనే పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ హైకోర్టును

2లో..

## అవినీతిపై సరికొత్త అస్త్రం

### - జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా

2లో..

## ఏపీకి రూ.5,000 కోట్లు కేటాయించండి

### నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ

- పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం ఈ నిధులు కోరిన సీఎం
- రాష్ట్రాల ప్రత్యేక సహాయ పథకం కింద సాయం అందించాలని అభ్యర్థన
- గతంలో ఇదే పథకం ద్వారా రాష్ట్రానికి రూ.2,010 కోట్లు వచ్చాయని వెల్లడి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ. 5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2,010 కోట్లు మంజూరైన

2లో..

## 25న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

### స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం



- పంచాయతీ ఎన్నికల కోసం సెప్టెంబర్ 30 గడువు విధించిన హైకోర్టు
- ఎన్నికల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం
- రిజర్వేషన్లు రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం ఇచ్చే అవకాశం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 25న జరగనుంది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్, స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందనే వార్తలు వస్తున్నాయి. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్

2లో..

# ఎన్డీయేలో ఉన్నాం..

### విపక్షాల అభ్యర్థికి ఎలా మద్దతిస్తాం.?

- ఢిల్లీలో ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో చంద్రబాబు భేటీ
- రాధాకృష్ణన్‌కు టీడీపీ పూర్తి మద్దతిస్తుందని ప్రకటన
- ఆయన దేశం గౌరవించే వ్యక్తి అని చంద్రబాబు ప్రశంస

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గెలిచే అవకాశం లేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, కేవలం రాజకీయాల కోసం ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బరిలో నిలుపుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష


2లో..



## వీడిన సహస్ర మర్డర్ మిస్టరీ

### - కూకట్ పల్లి బాలిక హత్య కేసులో నిందితుడి అరెస్ట్

2లో..



### జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా

## సంచలన వ్యాఖ్యలు

- సల్వాం జుడం దళంపై సుప్రీంకోర్టు నిషేధం
- తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- నక్సలిజాన్ని ప్రోత్సహించారని అమిత్ విమర్శ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇండియా కూటమి ఉప-రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హెూం మంత్రి అమిత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజాన్ని ప్రోత్సహించేలా తీర్పులు ఇచ్చారని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లకు వ్యతిరేకంగా ఏర్పడిన సల్వా జుడుంపై నిషేధం విధిస్తూ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఒకరని గుర్తుచేశారు. అప్పట్లో ఈ తీర్పు

2లో..

## గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హనుమకొండ రైతాంగానికి నీళ్ళు అందిస్తాం

### - పనుల జాతరలో భాగంగా హనుమకొండలో పొన్నం పర్యటన



**హనుమకొండ (ప్రశ్న న్యూస్)** హన్మకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాక్ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ పెండింగ్‌లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టుపై కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఆ ప్రాంత ప్రజలకు గుండెకాయలాంటి ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. అంతకు ముందు పలు పనులకు శంకుస్థాపనలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రెండో విడత పనుల జాతర కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షకుపైగా పనులు ప్రారంభించబోతున్నట్టు మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అందులో భాగంగా హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పనులు ప్రారంభించారు.

2లో..

## రామంతాపూర్ ఘటనకు

# అందరం బాధ్యులమే

- ఈ ఘటన కలచివేసింది అన్న న్యాయస్థానం - ప్రజల ప్రాణాలతో చెలగాటమా.? అని ప్రశ్న
- లైసెన్స్ తీసుకున్న కేబుళ్లు తప్ప ఏవీ ఉంచవద్దని ఆదేశం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జీహెచ్ఎంసీలో లైసెన్స్ తీసుకున్న కేబుళ్లు తప్ప ఏవీ ఉంచవద్దని తెలంగాణ అత్యున్నత ధర్మాసనం ఆదేశించింది. రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపులో దురదృష్టవశాత్తు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది కేబుళ్లను ఎక్కడికక్కడ తొలగించారు. దీనిపై ఎయిర్‌టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక మరోసారి విచారణ చేపట్టారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని న్యాయమూర్తి

2లో..



## కేసీఆర్ హయాంలో రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదు

### - ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కేటీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని,

2లో..



## చైనాలో కుప్పకూలినరైల్వే బ్రిడ్జి

బీజింగ్ (ప్రశ్న న్యూస్) చైనాలో నిర్మిస్తున్న ఓ భారీ రైల్వే వంతెన నిర్మాణంలో ఉండగానే కుప్పకూలింది. యెల్లో రివర్‌పై శుక్రవారం జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురి ఆచూకీ గల్లంతైంది. సిచువాన్-కింగ్‌హై రైల్వే ప్రాజెక్టులో భాగంగా ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో సైట్‌లో ప్రాజెక్ట్ మేనేజర్‌తో సహా మొత్తం 16 మంది ఉన్నట్లు 'పీపుల్స్ డైలీ' వెల్లడించింది. స్టీల్ కేబుల్ తెగిపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. ఈ ఘటనలో పది మంది అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.చైనాలో రెండో అతిపెద్ద నది అయిన యెల్లో రివర్‌పై నిర్మిస్తున్న తొలి రైల్వే స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జి ఇదే కావడం గమనార్హం. అంతేకాదు, ప్రపంచంలోనే అతిపెద్ద స్పాన్ డబుల్-ట్రాక్ స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగానూ ఇది గుర్తింపు పొందింది. వంతెనకు చెందిన ప్రధాన ఆర్చ్ భాగం ఒక్కసారిగా నదిలో కూలిపోయిన దృశ్యాలను చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ప్రసారం చేసింది. సమాచారం అందుకున్న వెంటనే వందలాది మంది సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చైనాలో భద్రతా ప్రమాణాల అమలు బలహీనంగా ఉండటంతో ఇలాంటి నిర్మాణ ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని విమర్శలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా షెన్‌జెన్ నగరంలో ఓ రైల్వే నిర్మాణ ప్రదేశం కూలి 13 మంది కార్మికులు గల్లంతైన విషయం తెలిసిందే.

## గాజాలో తీవ్ర కరవు నెలకొంది

గాజా (ప్రశ్న న్యూస్) గాజా నగరంలో తీవ్ర కరవు స్థితి నెలకొందని ఐక్యరాజ్యసమితి (ఐరాస) శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. మధ్యప్రాచ్య చరిత్రలో ఒక ప్రాంతంలో కరవును ప్రకటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే, ఈ నివేదికను ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇదంతా హమాస్ ప్రచారం చేస్తున్న అబద్ధమని కొట్టిపారేసింది. దీంతో గాజాలో వాస్తవ పరిస్థితులపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపీసీ) అందించిన నివేదిక ఆధారంగా ఐరాస ఈ ప్రకటన చేసింది. గాజా నగరంతో సహా దాదాపు 20 శాతం ప్రాంతంలో కరవు పరిస్థితులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. వెంటనే కాల్పుల విరమణ జరిగి, మానవతా సాయం అందకపోతే ఖాన్ యూనిస్, దీర్ అల్-బలా వంటి దక్షిణ ప్రాంతాలకు కూడా ఈ సంక్షోభం విస్తరించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు.జెనీవాలో జరిగిన సమావేశంలో ఐరాస సహాయ ప్రధాన అధికారి టామ్ ఫ్లెచర్ మాట్లాడుతూ, ఇది పూర్తిగా నివారించదగిన కరవు అని అన్నారు. ఇజ్రాయెల్ క్రమపద్ధతిలో అడ్డంకులు సృష్టించడం వల్లే సరిహద్దుల్లో ఆహార సరఫరా నిలిచిపోయిందని ఆయన ఆరోపించారు. "ఇది మనందరినీ వెంటాడే కరవు" అని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఆకలిని ఒక ఆయుధంగా ఉపయోగించడం యుద్ధ నేరమని ఐరాస మానవ హక్కుల అధికారి వోల్కర్ టర్క్ పేర్కొన్నారు. మరోవైపు, ఐరాస నివేదికను ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తప్పుడు, పక్షపాత నివేదిక అని పేర్కొంది. "గాజాలో కరవు లేదు. ఈ నివేదిక హమాస్ చెబుతున్న అబద్ధాలపై ఆధారపడి ఉంది" అని ఆరోపించింది. గాజాకు సహాయ సరఫరాను పెంచేందుకు తాము అన్ని చర్యలూ తీసుకుంటున్నామని ఇజ్రాయెల్ సైనిక సంస్థ 'కోగాట్' తెలిపింది.

**కరవు నిర్ధారణ ఇలా** ఒక ప్రాంతంలో కరవును ప్రకటించాలంటే ఐపీసీ కొన్ని కఠినమైన నిబంధనలను పాటిస్తుంది. జనాభాలో కనీసం 20 శాతం కుటుంబాలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కోవడం, 30 శాతం చిన్నారులు తీవ్ర పోషకాహార లోపంతో బాధపడటం, ప్రతి 10,000 మందిలో ఇద్దరు పెద్దలు లేదా నలుగురు చిన్నారులు ఆకలితో మరణించడం వంటివి ఈ నిబంధనలలో ముఖ్యమైనవి. గాజాలో ఈ పరిస్థితులు ఉన్నాయని ఐపీసీ నిర్ధారించింది. అయితే, ఘర్షణల కారణంగా మరణాల సంఖ్యను కచ్చితంగా ధృవీకరించడం కష్టంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలో సోమాలియా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో కరవును ప్రకటించినా, మధ్యప్రాచ్యంలో ప్రకటించడం ఇదే తొలిసారి. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత మొదలైన ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 60,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## గాజాపై ఇజ్రాయెల్ గురి

టెహ్రాన్ (ప్రశ్న న్యూస్) హమాస్ తమ షరతులకు అంగీకరించకపోతే గాజా నగరాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తామని ఇజ్రాయెల్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. బందీలందరినీ విడిచిపెట్టి, ఆయుధాలను వదిలేయాలనే తమ డిమాండ్లను ఒప్పుకోని పక్షంలో గాజా నగరాన్ని గతంలో నాశనం చేసిన రఫా, బీట్ హనూన్ నగరాల మాదిరిగా మారుస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. గాజాలో భారీ సైనిక చర్యకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "త్వరలోనే గాజాలోని హమాస్ హంతకులు, రేపిస్టుల తలలపై నరక ద్వారాలు తెరుచుకుంటాయి. బందీలందరినీ విడిచిపెట్టి, నిరాయుధులుగా మారే మా షరతులకు వారు అంగీకరించే వరకు ఇది కొనసాగుతుంది" అని రక్షణ మంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఒకవేళ హమాస్ ఒప్పుకోకపోతే, వారి రాజధాని అయిన గాజాను గతంలో జరిగిన ఆపరేషన్లలో నేలమట్టమైన రఫా, బీట్ హనూన్ నగరాల వలే మారుస్తామని ఆయన వార్నింగ్ ఇచ్చారు.ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు సైన్యానికి అధికారం ఇస్తానని ప్రకటించిన మరుసటి రోజే రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. గాజాలో మిగిలిన బందీలందరినీ విడిపించేందుకు తక్షణమే చర్చలు ప్రారంభించాలని నెతన్యాహు ఆదేశించారు. గాజా నగరాన్ని స్వాధీనం చేసుకోవడం, హమాస్ స్థావరాలను నాశనం చేయడంతో పాటే బందీల విడుదల ప్రక్రియ కూడా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ వారం ప్రారంభంలో గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ఆపరేషన్ కోసం సుమారు 60,000 మంది రిజర్విస్టులను సైన్యంలోకి తీసుకునేందుకు ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. "హమాస్‌ను ఓడించడం, మన బందీలను విడిపించడం అనే రెండు అంశాలు కలిసే జరుగుతాయి" అని నెతన్యాహు ఒక వీడియో ప్రకటనలో తెలిపారు. మరోవైపు, మధ్యవర్తులు ప్రతిపాదించిన తాజా కాల్పుల విరమణ ఒప్పందానికి హమాస్ ఈ వారం మొదట్లోనే అంగీకారం తెలిపింది. అయితే, దీనిపై ఇజ్రాయెల్ నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. బందీలను దశలవారీగా విడుదల చేయాలనేది తాజా ప్రతిపాదన కాగా, ఇజ్రాయెల్ మాత్రం అందరినీ ఒకేసారి విడిచిపెట్టాలని పట్టుబడుతున్నట్లు ఏఎఫ్‌పీ నివేదిక పేర్కొంది. గాజాలో యుద్ధాన్ని విస్తరించాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికపై అంతర్జాతీయంగా, దేశీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో ఎక్కువ మంది సాధారణ పౌరులతో సహా 1,219 మంది మరణించారు. అప్పటి నుంచి గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో 62,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## స్పేస్ స్టేషన్ నమూనాను ఆవిష్కరించిన ఇస్రో

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అంతరిక్ష రంగంలో భారత్ మరో చారిత్రక ఘట్టానికి నాంది పలికింది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్' (బీఏఎస్) ఏర్పాటు దిశగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కీలక ముందడుగు వేసింది. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో ఈ ప్రతిష్ఠాత్మక స్పేస్ స్టేషన్ మాడ్యూల్ నమూనాను తొలిసారిగా ఆవిష్కరించింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్), చైనాకు చెందిన తియాంగాంగ్ తర్వాత సొంతంగా అంతరిక్షంలో పరిశోధనా కేంద్రాన్ని నిర్మించుకున్న దేశంగా భారత్ చరిత్ర సృష్టిస్తుంది. ఇస్రో ప్రణాళికల ప్రకారం, 2028 నాటికి తొలి మాడ్యూల్ (బాస్-01)ను ప్రయోగించనున్నారు. ఆ తర్వాత దశలవారీగా విస్తరించి, 2035 నాటికి మొత్తం ఐదు మాడ్యూళ్లతో పూర్తిస్థాయి అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఆవిష్కరించిన మొదటి మాడ్యూల్ బాస్-01 దాదాపు 10 టన్నుల బరువు ఉంటుంది. ఇది భూమికి 450 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలో పరిభ్రమించనుంది. ఇందులో పర్యావరణ నియంత్రణ, జీవనాధార వ్యవస్థ, భారత్ డాకింగ్ సిస్టమ్, ఆటోమేటెడ్ హ్యాచ్ సిస్టమ్ వంటి అత్యాధునిక, పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వ్యవస్థలు ఉన్నాయి. ఈ స్పేస్ స్టేషన్ ప్రధానంగా సూక్ష్మ గురుత్వాకర్షణపై (మైక్రోగ్రావిటీ) పరిశోధనలకు వేదికగా నిలవనుంది. అంతరిక్ష శాస్త్రాలు, జీవశాస్త్రాలు, వైద్యం వంటి రంగాల్లో కీలక ప్రయోగాలకు ఇది దోహదపడుతుంది. ముఖ్యంగా, సూక్ష్మ గురుత్వాకర్షణ మానవ ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అధ్యయనం చేయడానికి, భవిష్యత్తులో చేపట్టబోయే సుదీర్ఘ అంతరిక్ష యాత్రలకు అవసరమైన టెక్నాలజీలను పరీక్షించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇంధనాన్ని నింపుకోవడం, రేడియేషన్, అంతరిక్ష శిథిలాల నుంచి రక్షణ కల్పించడం, వ్యోమగాములు స్పేస్‌వాక్ చేసేందుకు వీలు కల్పించడం వంటి అనేక కీలక సామర్థ్యాలను ఈ కేంద్రం కలిగి ఉంటుంది.

## ఏపీకి రూ.5,000 కోట్లు కేటాయించండి

విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

# వీడిన సహస్ర మర్డర్ మిస్టరీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కూకట్‌పల్లిలో నాలుగు రోజుల క్రితం చోటుచేసుకున్న సహస్ర హత్యకేసు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో జరిగిన ఈ ఘటనలో తొలుత పోలీసులు ఎలాంటి ఆధారాలు సేకరించలేక తలలు పట్టుకున్నారు. కుటుంబసభ్యులు, సన్నిహితులను ప్రశ్నించినా స్పష్టమైన క్లూస్ దొరకలేదు. ఈలోగా సహస్ర తండ్రి కృష్ణపై అనుమానాలు వ్యక్తం కావడంతో ఆయనను విచారణకు తీసుకున్నప్పటికీ కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందిస్తూ 'కూతుర్ని ఆప్యాయంగా చూసుకునే తండ్రి ఇలాంటిదానికి పాల్పడడు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా పోలీసులు కేసు మిస్టరీని ఛేదించారు. స్థానికుల సహకారంతో దర్యాప్తు మలుపుతిప్పి, చివరికి పదో తరగతి చదివే ఓ బాలుడే ఈ ఘాతుకానికి కారణమని నిర్ధారించారు. ఇతడు సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్నాడు. మొదట దొంగతనం ఉద్దేశ్యంతో ఇంట్లోకి ప్రవేశించిన ఆ బాలుడు, సహస్ర అడ్డుపడడంతో రాక్షసరూపం ధరించాడు. ఇంట్లో నుంచి ఆ డబ్బులను తీసుకెళ్తుండగా ఆమె అడ్డుపడటంతో సహస్రపై కూర్చుని గొంతునులిమి చంపే ప్రయత్నం చేశాడు.అయినా ఆమె ఇంకా బతికే ఉందేమోనన్న అనుమానంతో కత్తితో పలు సార్లు పొడిచి అక్కడికక్కడే హతమార్చాడు. బాలిక హత్య సమయంలో కేకలు వేసినట్లుగా చుట్టుపక్కల నివసిస్తున్న వారు పోలీసులకు తెలియజేశారు. హత్య చేసిన తర్వాత అతడు పక్క బిల్డింగ్‌లోకి వెళ్లి 15 నిమిషాల పాటు ఎవరికీ దొరక్కుండా దాక్కున్నట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. పోస్ట్ మార్టం రిపోర్ట్‌లో బాలిక శరీరంపై 20 కత్తి గాయాలు ఉండగా మెడపై 10 గాయాలు ఉన్నట్లు తెలిసింది. పోలీసుల వివరాల ప్రకారం నేరానికి ముందు ఆ బాలుడు ఒక పేపర్‌పై 'ఎవరైనా అడ్డొస్తే ఎలా ఎదుర్కోవాలి' అనే ప్రణాళిక రాసుకున్నాడట. దానినే అమలు చేస్తూ నరమేధానికి పాల్పడ్డాడు. ఇంట్లో నుంచి దాదాపు 80 వేల రూపాయలు దోచుకుని పరారయ్యే ప్రయత్నం చేశాడు. ఈ లోగా ఆ బాలిక చూడటంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అయితే విచారణలో అతని సమాధానాలు పొంతనలేకపోవడంతో చివరికి నేరం బయటపడింది. ప్రస్తుతం ఆ బాలుడు పోలీసుల అదుపులోనే ఉన్నాడు.

## రామంతాపూర్ ఘటనకు
# అందరం బాధ్యులమే

పిటిషనర్లను ప్రశ్నించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నగేష్ భీమపాక తీవ్రవ్యాఖ్యలు చేశారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటన గురించి న్యాయమూర్తి ప్రస్తావించారు. బర్త్‌డే రోజే తన తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన 9 ఏళ్ల బాలుడు తలకొరివి పెట్టడం కలిచివేసిందని జస్టిస్ నగేశ్ భీమపాక అన్నారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపేసుకుంటే ఎలా అని సూటిగా ప్రశ్నించారు.పసి హృదయం పగిలిపోయింది, అందరం బాధ్యులమేనని న్యాయమూర్తి అన్నారు. సమాజం సిగ్గుతో తలదించుకోవాలని, చలన రహిత చట్టాలతో ప్రజల ప్రాణాలు ఎలా కాపాడగలమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైర్ల బరువుతో స్తంభాలు ఒరిగిపోతున్నాయన్న పిటిషనర్ల వాదనపై జస్టిస్ నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మామూళ్లతో కొందరు విద్యుత్ ఉద్యోగుల జేబులు బరువెక్కుతున్నాయని అన్నారు. ఒకరినొకరు నిందించుకోకుండా ఇలాంటివి పునరావృతం కానివ్వొద్దని సూచించారు.చట్టాలు కఠినంగా ఉంటే అమలు చేయలేం, సులభంగా ఉంటే ప్రజలు ఆచరించరని వ్యాఖ్యనించారు. స్తంభాలపై అన్ని వైర్లు నల్లగా ఉన్నందున గుర్తుపట్టలేకపోయామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కరెన్సీనోట్లపై ఉన్న గాంధీని మాత్రం బాగానే గుర్తుపడతారని జస్టిస్ నగేష్ భీమపాక అధికారులకు చురకలంటించారు.

**కరెంటు తీగలు తగిలి** రామంతాపూర్‌లోని గోకులేనగర్‌లో ఆదివారం (ఆగస్టు 17)న అర్ధరాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఘటనాస్థలిలోనే నలుగురు, ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మరొకరు ప్రాణాలు విడిచారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం నాడు రాత్రి ఊరేగింపు ఉత్సవాలు చేపట్టిన క్రమంలో రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన యువకులు, రథాన్ని చేతులతో లాగుతూ అలా ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి పైన ఉన్న కరెంటు తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి విద్యుత్ షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా ఎక్కడికక్కడ పడిపోయారు. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే ప్రాథమిక చికిత్స చేపట్టి దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నలుగురు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), రాజేంద్రరె డ్డి(45), శ్రీకాంత్ రెడ్డి(35), రుద్రవికాస్(39) ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనతో విద్యుత్ శాఖ మొత్తం ఉలిక్కిపడింది. ఉన్నతాధికారులు భట్టి విక్రమార్కకు విషయం చెప్పగా ఆయన ఈ కేబుళ్లను తొలగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో కేబుళ్లను తొలగించిన కొన్ని చోట్ల ఇంటర్నెట్ సౌకర్యం కూడా పోయింది. ఇంటి నుంచి పని చేస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులు సోషల్ మీడియాలో అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి
## హనుమకొండ రైతాంగానికి నీళ్ళు అందిస్తాం

ఇప్పటికే పూర్తి అయిన భవనాలు ప్రారంభించారు.ముందుగా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వీర్లగడ్డ తండాలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లకు,గ్రామ ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కడే ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన పొన్నం ప్రభాకర్ "తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క "పనుల జాతర" అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 46 పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశాం. గ్రామ పంచాయతీలు, అంగన్వాడీలు, రోడ్లు గ్రామీణ ప్రాంతాల సమస్యలు పరిష్కరిస్తున్నాం" అని అన్నారు.భవిషత్‌లో గ్రామాల్లో పూర్తిగా ప్రజాసమస్యలు తొలగిపోయేలా చేస్తున్నామని మంత్రి పొన్నం వెల్లడించారు. పనుల జాతర పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి అయినవి..శాంక్షన్ అయి పనులు, ప్రారంభంకాని వాటికి శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో వైద్యపరంగా, వ్యవసాయపరంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గౌరవెల్లి ప్రాజెక్టు అంశంపై స్పందించారు. ఈ ప్రాంత ప్రజలకు గుండెకాయ లాంటిదని అభిప్రాయపడ్డారు. "ప్రాజెక్ట్ భూసేకరణ జరుగుతుంది. కాలువల నిర్మాణాల పనులు ప్రారంభం అవుతాయి. కాలువలు తవ్వితే వ్యవసాయానికి నీళ్లు అందించడమే కాకుండా రైతుల ఆదాయం పెరుగుతుంది. త్వరలో ప్రాజెక్ట్ పూర్తవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి,ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన వెంట ఉండి నడిపిస్తున్నారు." అని అన్నారు.హనుమకొండ జిల్లాలో భూసేకరణ కోసం 25 కోట్లు కేటాయించామని తెలిపారు మంత్రి. కరీంనగర్, సిద్దిపేట జిల్లాకి కూడా డబ్బులు కేటాయిస్తామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం తన బాధ్యతని చెప్పుకొచ్చారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభించారని ఇవాళ తాను నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నామని గుర్తు చేశారు. ఎన్జీటీ వేసిన కేసుకి సంబంధించి 10 కోట్లు రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని భూసేకరణపై రెవెన్యూ వ్యవస్థ పని చేస్తుందన్నారు." గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హనుమకొండ రైతాంగానికి నీళ్ళు అందిస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేవాదుల ద్వారా భీమదేవరపల్లి,ఎల్కతుర్తి మండలాలకు, చిగురు మామిడి,సైదాపూర్ మండలాలకు వరద కాలువ ద్వారా నీళ్ళు అందిస్తున్నామన్నారు.మంత్రి పొన్నం ఎరువుల కొరతపై మాట్లాడుతూ "విత్తనాల ,విద్యుత్ బాధ్యత మాది.. ఎరువులు కేంద్రం చేతిలో ఉంటుంది. ఎరువులు ఇప్పించాల్సిన బీజేపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంది. రైతులను రెచ్చగొట్టే విధంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది. ఎరువులకు సంబంధించి సమస్య పరిష్కారం చేస్తున్నాం. కేంద్రం సహకరించాలి. ఎరువులు రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయవు. కేంద్రం చేతిలో ఉంది. ఎరువులు ఇవ్వండి లేదా తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలి" అని పొన్నం డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై కామారెడ్డి డిక్లరేషన్ నుంచి కుల గణన కోసం లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఇల్లు తిరిగి సమాచారాన్ని సేకరించారని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆ లెక్కలు సబ్ కమిటీ ద్వారా ఆమోదించుకొని కేబినెట్ ఆమోదం చేసుకొని శాసనసభలో ఆమోదం చేసుకున్నామన్నారు. శాసన సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్‌కు అక్కడి నుంచి రాష్ట్రపతికి పంపినట్టు తెలిపారు."కేంద్రంలో ఆ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా రిజర్వేషన్లు చేయాలి. మేము కేంద్ర ప్రభుత్వ సంస్థల రిజర్వేషన్లు అడగడం లేదు. స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేయాలి. కేంద్రం రిజర్వేషన్లకు మోకాలు అడ్డుతుంది. ముస్లింల పేరుతో బీజేపీ రిజర్వేషన్లు అడ్డుకుంటుంది. పేద ముస్లింలు దూదేకుల కాశీం కులాలు బీసీలో 70 సంవత్సరాలుగా ఉన్నాయి. కొత్తగా ఇచ్చేది ఏం లేదు. శాసన సభలో బిల్లు పెట్టినప్పుడు బీజేపీ సపోర్ట్ చేసింది. ఇప్పుడు అడ్డుకుంటున్నారు. మేము 42 శాతం రిజర్వేషన్లుతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తాం. తెలంగాణ స్ఫూర్తితో జేఏసి గా ఏర్పడి రాష్ట్రాన్ని సాధించుకున్న విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలి. పారదర్శకంగా గ్రామాల్లో సమాచారాన్ని సేకరించడం, ఎంపైరికల్ డేటా ఉంది. రిజర్వేషన్లకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా" అని అన్నారు.

## హైకోర్టులో కేసీఆర్, హరీష్‌లకు చుక్కెదురు

ఆశ్రయించారు. వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పూర్తిగా తప్పుల తడకగా ఉందని కేసీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమే ఈ కమిషన్ రిపోర్టు అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏం కావాలో దాన్నే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో పొందు పరిచారంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలోనే ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావులకు వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. కానీ కోర్టు వీరి పిటిషన్లను కొట్టేసింది.

# అవినీతిపై సరికొత్త అస్త్రం

అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

## 25న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదాను కూడా గవర్నర్ వద్దకు పంపింది. మరోవైపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ఈ నెల 25న జరగనున్న కేబినెట్ సమావేశంలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఈ విషయానికి సంబంధించి నేడు జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లినా పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ఆలోచన చేస్తుంది. ఇదే విషయాన్ని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రకటించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం ఆలస్యమైనా, ఆర్డినెన్స్‌కు ఆమోదం రాకపోయినా కాంగ్రెస్ పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ తర్వాత ఇందుకు సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇక, ఈ కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ నివేదికపై ప్రధానంగా చర్చించనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఎన్డీయేలో ఉన్నాం..

అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ ఏకగ్రీవంగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశాయని, ఆయనకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. రాధాకృష్ణన్ తనకు పాత మిత్రుడని, దేశం గౌరవించదగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఉపరాష్ట్రపతి పదవికే వన్నె తెస్తారని, అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు."తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు నుంచే ఎన్డీయేలో ఉంది. కేంద్రంలో, రాష్ట్రంలో మేం ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నాం. అలాంటప్పుడు ప్రతిపక్షాలు మా నుంచి మద్దతు ఆశించడం సరికాదు" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అనే అంశంపై మాట్లాడుతూ, గెలిచే అవకాశం ఉన్నప్పుడే అభ్యర్థిని నిలబెట్టాలని అభిప్రాయపడ్డారు. గతంలో పీవీ నరసింహారావు విషయంలో తెలుగు వ్యక్తి అనే భావనతో కాంగ్రెస్‌లో లేకపోయినా టీడీపీ మద్దతిచ్చిందని, కానీ ప్రస్తుత పరిస్థితులు వేరని ఆయన వివరించారు. కూటమి ధర్మానికి కట్టుబడి ఎన్డీయే అభ్యర్థికే తమ ఓటు ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

ఇవ్వకపోయింటే దేశంలో నక్సలిజం పూర్తిగా నశించిపోయేదని కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. జగదీప్ దన?డ్ రాజీనామాతో ఉప-రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. సెప్టెంబరు 9న ఎన్నికకు పోలింగ్ నిర్వహించనున్నారు. కేరళలో శుక్రవారం ఓ న్యూస్ కన్క్లేవ్ ప్రారంభోత్సవానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజాన్ని ప్రోత్సహించే తీర్పులిచ్చారని విమర్శించారు. "నక్సలిజానికి సహకరించిన వ్యక్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు సల్వా జుడుం దళానికి వ్యతిరేకంగా తీర్పు చెప్పారు. మావోయిస్టులపై పోరాటానికి గిరిజన యువతను ప్రత్యేక పోలీసు అధికారులుగా వినియోగించడం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే వారిని నిరాయుధులను చేయాలని ఆదేశించారు.

అప్పట్లో ఆ తీర్పు ఇచ్చి ఉండకపోతే, 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతరించేది" అన్నారు.కాగా, ఉప-రాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడంతో, కేరళలో కాంగ్రెస్ గెలుపు అవకాశాలు తగ్గిపోయాయని అమిత్షా జోస్యం చెప్పారు. "కేరళ కూడా మావోయిస్ట్ బాధిత రాష్ట్రం కానీ కమ్యూనిస్టుల ఒత్తిడితో కాంగ్రెస్ పార్టీ నక్సలిజానికి మద్దతు ఇచ్చిన వ్యక్తిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టింది, దీన్ని కేరళ ప్రజలు కచ్చితంగా వ్యతిరేకిస్తారు' అని అమిత్షా అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ నుంచి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పోటీలో ఉన్నారు. కాగా, మావోయిస్టు ఉద్యమానికి వ్యతిరేకంగా ఏర్పడిన సల్వా జుడుం లేదా మరేదైనా దళంలో గిరిజన యువతను ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడం చట్టవిరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు 2011లో తీర్పు వెలువరించింది. ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ నందిని సుందర్, ఇతరులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై 2011 డిసెంబరులో జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్ఎస్ నిజ్జర్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఐదో తరగతి మాత్రమే ఉత్తీర్ణులైన యువతకు ఆయుధాలు ఇవ్వడం, వారిని పోలీసులుగా గుర్తించడం రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించడమేనని ధర్మాసనం పేర్కొంది. ఈ తీర్పుతో ఛత్తీస్‌గఢ్‌లో సల్వాం జుడంను అప్పటి బీజేపీ ప్రభుత్వం రద్దుచేసింది. ఈ తీర్పు ప్రభావమే ఇప్పటి వరకూ మావోయిస్ట్ ఉద్యమం కొనసాగడానికి కారణమని పరోక్షంగా అమిత్ షా వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ హయాంలో
# రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదు

కానీ ప్రస్తుత పాలనలో అన్నదాతలు రోడ్డెక్కే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారని, ధర్నాలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్కసారి కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదని ఆయన గుర్తుచేశారు. ఇది కదా నాయకత్వం అంటే, ఇది కదా ముందుచూపు అంటే అంటూ కేసీఆర్ పాలనలో తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. కేసీఆర్ నాయకత్వ పటిమను, ఆయన ముందుచూపును కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. "సీజన్‌కు ముందే వ్యవసాయ అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి, కేంద్రానికి కచ్చితమైన లెక్కలతో వినతులు పంపేవారు.

ఏపీలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి 25 ప్రత్యేక గూడ్స్ రైళ్లను ఏర్పాటు చేయించేవారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్ర రవాణా మంత్రులతో నేరుగా సంప్రదించి సుమారు 4 వేల లారీలను సిద్ధం చేసి, పోర్టుల నుంచి నేరుగా మండలాలకు యూరియా చేరేలా పక్కా ప్రణాళికలు రచించేవారు" అని కేటీఆర్ తెలిపారు. "పరిపాలన చేతకాని అసమర్థులు రాష్ట్రాన్ని ఏలడం వల్లే రైతులకు ఈ కన్నీళ్లు మిగిలాయని" కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. "ఒకవైపు కేసీఆర్ వందేళ్ల విజన్‌తో పనిచేస్తే, మరోవైపు కొందరికి విమర్శలు చేయడం తప్ప పనులు చేయడం రాదని ప్రజలు గ్రహించారని" అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి పతనం ప్రారంభమైందని ఆయన హెచ్చరించారు. "జై కిసాన్.. జై కేసీఆర్" నినాదంతో తన వ్యాఖ్యలను ముగించారు.

## మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక
# తనిఖీ చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు** మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రి స్థానిక శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి అవుట్ పోస్ట్, డయాలసిస్ సెంటర్, పోస్టుమార్టం ఏర్పాటుకు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రి మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు డాక్టర్లను ఎమ్మెల్యే నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పనితీరు చాలా బాగా ఉందని ఎమ్మెల్యే పుట్టా ప్రశంసించారు..ఆస్పత్రిలో ఎక్రే మిషన్ కంప్యూటర్లు, రక్త పరీక్ష లేపను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబు ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, మిల్లుశీను, అన్నవరం సుధాకర్ రెడ్డి, తుపాకుల రమణ, బండి అమర్నాథ్ ,రేనాటి తదితరులు పాల్గొన్నారు...

# నిరాశ్రయులకు చపాతీలు పంపిణీ




**బ్రహ్మంగారిమఠం** మైదుకూరు పరిధిలో బస్టాండు ఆలయాల వద్ద ఆకలితో అలమటిస్తున్న వృద్ధులు నిరాశ్రయులు, బాటసారులకు నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాత్రి 50 చపాతీలు ,వాటర్ బాటిల్స్ అందించి వారి ఆకలి తీర్చడం జరిగింది. కార్యక్రమానికి దాత. మైదుకూరు కు చెందిన సాయికుమార్ శ్రీమతి సంధ్యారాణి కుమారుడు పిండి జెశ్విన్ పుట్టినరోజు సందర్భంగా సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో కె. కొండారెడ్డి, వి.ఉపేంద్ర కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో ఘనంగా
# పనుల జాతర కార్యక్రమం

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.
- స్కూల్ లో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం..
- వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే.
.- పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్న ఎమ్మెల్యే..



**జయశంకర్ భూపాలపల్లి** తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని శాయంపేట మండలంలో జరిగిన పనుల జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని యంజేపీ(బాలురు) పాఠశాలలో నరేగా నిధులు రూ.20 లక్షలతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఎమ్మెల్యేకు పత్తిపాక గ్రామానికి చెందిన యంజేపీ స్కూల్ విద్యార్థి జగన్(8వ తరగతి) తాను తయారుచేసిన హ్యాండ్ క్రాఫ్ట్ ను ఎమ్మెల్యే కు అందజేశాడు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు రూ.3 లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడంతో చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# ఆర్డీవో మల్లిబాబుకు అస్వస్థత

**- ఆసుపత్రికి తరలింపు**



**పెద్దాపురం** శనివారం నాడు జరిగనున్న సీఎం చంద్రబాబు పెద్దాపురం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు అస్వస్థత గురయ్యారు. సామర్లకోట బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండగా అయన కళ్ళు తిరిగిపోకపోయారు. సామర్లకోట రెవిన్యూ సిబ్బంది హుటాహుటిన ఆర్డీవో మల్లిబాబును సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సామర్లకోట హాస్పటల్లో ఆర్డిఓ మల్లి బాబుకు చికిత్స అందిస్తున్నారు.

## ఉప రాష్ట్రపతి అభ్యర్థికి
# చంద్రబాబు మద్దతు తెలపాలి

నాగర్‌కర్నూల్, : నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, టీడీపీ పార్టీ సంక్షోభంలో ఉన్నప్పుడు సీనియర్ ఎన్టీఆర్ ను కాదని, చంద్రబాబు నాయుడుకి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఆ కృతజ్ఞతతో అయినా చంద్రబాబు నాయుడు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉప రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ వ్యాఖ్యలు చేశారు.

# వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**సల్కెలపూర్ లో లబ్ధిదారులతో ముచ్చట**



వనపర్తి, : వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఖిల్లా ఘణపురం మండలం సల్కెలపూర్ గ్రామంలో శుక్రవారం మార్నింగ్ వాక్ లో భాగంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యపై
# బీజేపీ నిరసన, నాయకుల అరెస్ట్

అచ్చంపేట, : రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలిపేందుకు ఇచ్చిన పిలుపునకు బీజేపీ మద్దతు తెలిపింది. ఈ నేపథ్యంలో చారకొండ పోలీసులు బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి నిర్బంధించారు. అరెస్టులు, నిర్బంధాలు ప్రజా తిరుగుబాటును అణచలేవని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఏళ్ల తరబడి ఒకే కమీషన్‌తో పనిచేస్తున్న రేషన్ డీలర్ల న్యాయమైన కోరికలను పరిశీలించి, పరిష్కరించాలని బీజేపీ డిమాండ్ చేసింది.

# తుంగతుర్తిలో మార్వాడీ గో బ్యాక్ ఆందోళన..

తుంగతుర్తి, : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక వ్యాపారస్తులు 'మార్వాడి గో బ్యాక్' అంటూ శుక్రవారం స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి ర్యాలీ నిర్వహించారు. మార్వాడి ఉద్యమ జేఏసీ నాయకులు సర్గం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, మార్వాడీల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, దాడులు చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## మార్వాడీల నాసిరకం వ్యాపారంపై
# బోడ వెంకన్న ఆగ్రహం




నకిరేకల్,: నకిరేకల్, నార్కెట్ పల్లిలో మార్వాడీలు అమ్ముతున్న నాసిరకం వస్తువులను, అక్రమ వ్యాపారాన్ని నిరసిస్తూ బోడ వెంకన్న స్వచ్ఛందంగా బందుకు పిలుపునిచ్చారు. మార్వాడీల వ్యాపారం వల్ల స్థానిక వ్యాపారులపై ప్రభావం పడుతుందని శుక్రవారం ఆయన ఆరోపించారు.

## మార్వాడీలకు వ్యతిరేకంగా
# కోదాడ వ్యాపారస్తుల బంద్

కోదాడ,: సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో మార్వాడీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా స్థానిక వ్యాపారస్తులు శుక్రవారం స్వచ్ఛంద బంద్ పాటించారు. ఈ సందర్భంగా వారు మార్వాడీలు తమ వ్యాపార రంగాలను దెబ్బతీస్తున్నారని ఆరోపిస్తూ, 'మార్వాడీస్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసనతో పట్టణంలో వ్యాపార కార్యకలాపాలు స్తంభించాయి.

## కమ్మర్పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు
## ఇంకుడు గుంతల ముగ్గుల కార్యక్రమం




బాల్కొండ, : కమ్మర్పల్లి మండల కేంద్రంతో పాటు నాగపూర్ గ్రామపంచాయతీలలో శుక్రవారం పనుల జాతర నిర్వహించారు.
ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన లబ్ధిదారుల ఇళ్లలో ఇంకుడు గుంతలకు ముగ్గులు వేసే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, గ్రామపంచాయతీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఏపీవో, కార్యదర్శులు సంధ్య, గంగ జమున, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

# శని అమావాస్య వేడుకలకు సర్వం సిద్ధం

నిజామాబాద్ అర్బన్, : ఎడపల్లి మండలం జానకంపేట గ్రామ అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో రేపు జరగబోయే శని అమావాస్య వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ ఈవో వేణు తెలిపారు.
కోనేరు వద్ద భక్తులకు స్నానమాచరించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, జిల్లా సహాయ కమిషనర్ విజయరామారావ్ సూచనల మేరకు ఆలయంలో క్యూలైన్లు, దర్శనానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అష్ట ముఖి కోనేరులో స్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

# ఆర్మూర్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల వివాదం

ఆర్మూర్, : ఆర్మూర్ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలంపై స్థానిక బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి మధ్య వివాదం రాజుకుంది. ఎమ్మెల్యే తన స్వగ్రామం అంకాపూర్‌లో పాఠశాల నిర్మించాలని ఒత్తిడి చేస్తుండగా, వినయ్ రెడ్డి ఆర్మూర్ పట్టణానికి సమీపంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మించాలని పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ఇదే స్థలంలో పాఠశాల నిర్మించాలని అధికారులపై, జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ వివాదం నియోజకవర్గ ప్రజల్లో చర్చనీయాంశమైంది.

## బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు
## ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎంపిక

నిజామాబాద్ రూరల్, : కమ్మర్ పల్లి మండలంలోని చౌట్ పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన బీ.ప్రణవి, ఎన్.శ్రీనిధి అనే ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచిన వీరు, ఈ నెల 23 నుండి ఆసిఫాబాద్ జిల్లా గొహటీలో జరగనున్న 71వ రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో జిల్లా జట్టుగా పాల్గొంటారు. పాఠశాల పీడీ కల్లెడ నగేష్, మండల విద్యాధికారి ఎన్ ఆంధ్రయ, ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించి, రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# షాబాద్ పహిల్వాన్ చెరువులో అలుగు



చేవెళ్ల, : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లోని పహిల్వాన్ చెరువులో భారీ వర్షాల కారణంగా అలుగు పారుతోంది. ఈ నేపథ్యంలో, శుక్రవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చెరువు గట్టున ఉన్న ఆంజనేయస్వామి విగ్రహానికి, అలుగు పారుతున్న చెరువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువు ఎల్లప్పుడూ నిండుగా కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు.

## హైదరాబాద్‌లో రాజా బహదూర్
# వెంకటరామిరెడ్డి 156వ జయంతి

చార్మినార్, ఆగస్టు : హైదరాబాద్‌లో శుక్రవారం రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 156వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎంసీఏ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ, నిజాం పాలనలో కొత్వాల్‌గా 14 ఏళ్లు సుదీర్ఘ సేవలు అందించిన రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి మహిళల విద్యకు పెద్దపీట వేస్తూ విద్యాసంస్థలను స్థాపించారని కొనియాడారు.

# రాత్రిపూట కెమికల్ విడుదల..

**పశువులు, చేపలు మృతిపై గ్రామస్తుల ఆందోళన**

పరిగి, : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని హైతబాద్ పారిశ్రామిక వాడలో చందనవెల్లి గ్రామ సమీపంలో ఉన్న కుందన టెక్స్టైల్ (పశుపతి గ్రూప్) కంపెనీ నుంచి రాత్రిపూట కెమికల్ ను పొలాల్లోకి వదులుతున్నారని, దీనివల్ల పశువులు, చేపలు చనిపోతున్నాయని, ఈ కెమికల్ నీళ్లు పొలాలకు చేరడం వల్ల మనుషుల శరీరాలు కూడా పాడవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తూ శుక్రవారం ఉదయం నుంచి ధర్నాలు నిర్వహించారు.

## రాజేంద్రనగర్‌లో లారీ ఢీకొని యువకుడి మృతి

రాజేంద్రనగర్,: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అర్బాజ్ (22) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. శంషాబాద్ నుండి ఆరాంఘర్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న అర్బాజ్, ఏజీ కాలేజ్ సమీపంలో లారీని ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి లారీ కిందపడటంతో ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు రోడ్లపై వేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## జీడిమెట్ల జ్యువెలరీ షాపులో దొంగలు
## బంగారు ఆభరణాలు మాయం

కుత్బుల్లాపూర్, : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ధనలక్ష్మి జ్యువెలరీ షాపులో దొంగలు పడ్డారు. రాత్రిపూట షట్టర్ తాళాలు పగలగొట్టి, బంగారు పూత పూసిన ఆభరణాలను దోచుకెళ్లారు. శుక్రవారం షాపు యజమాని ఫిర్యాదుతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంతో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. బాలానగర్ ఏసీపీ యజమానిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో
# మార్వాడీ గో బ్యాక్

సనత్‌నగర్, : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో 'మార్వాడీ గో బ్యాక్' నినాదంతో బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, తెలంగాణా శ్యామ్ ను పోలీసులు అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ బంద్ పిలుపు నేపథ్యంలో పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ఎక్కువ సమయం స్క్రీన్ పై గడుపుతున్నారా?



నేటి యుగంలో డిజిటలైజేషన్ పెరుగుతున్నందున ప్రజలు ప్రతి పనికి ల్యాప్‌టాప్‌లు, ఫోన్‌లను ఉపయోగించడం ప్రారంభించారు. ఆఫీసు అయినా, పాఠశాల అయినా, కళాశాల అయినా, ల్యాప్‌టాప్‌లు ప్రతిచోటా ఉపయోగిస్తున్నారు. ఎందుకంటే వీటితో ఏదైనా పనిని సులభంగా చేయవచ్చు. ఆఫీసులో స్క్రీన్ పై నిరంతరం పనిచేయడం వల్ల కళ్ళపై చెడు ప్రభావం పడుతుంది. ఎందుకంటే ఆఫీసులో పని కోసం ల్యాప్‌టాప్‌ను ఉపయోగించాల్సి వస్తుంది. చదువు కోసం, ఆఫీసు పని కోసం గంటల తరబడి ల్యాప్‌టాప్‌పై వర్క్ చేస్తూనే ఉంటున్నారు. ఓ వైపు మంచి ఆహారం తీసుకోవడం లేదు.. బిజీ బిజీ జీవితంలో తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి తగినంత సమయం ఉండడం లేదు. దీని ఫలితంగా కంటి చూపు బలహీనత, కళ్ళు పొడిబారడం, దురద, ఎరుపు వంటి కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. నేటి డిజిటల్ యుగంలో తప్పుడు అలవాట్ల కారణంగా, తప్పు భంగిమలో ఎక్కువసేపు కూర్చోవడం వల్ల, కంటి చూపు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఇప్పుడు మీ కళ్ళను జాగ్రత్తగా చూసుకునేందుకు మీరు మీ దినచర్యను మెరుగుపరచుకోవాలి. పని మధ్యలో విరామం తీసుకుంటూ ఉండాలి. తద్వారా ల్యాప్‌టాప్ లేదా ఫోన్ నుంచి వెలువడే నీలి కాంతి మీ కళ్ళపై ప్రభావం చూపుతుంది. కనురెప్పలు మెరిసేలా చేయడం ఎవరైనా స్క్రీన్ పై ఎక్కువసేపు పనిచేస్తుంటే ఈ వ్యాయామం మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం ఒకే చోట కూర్చుని.. ఆపై 10 సార్లు కళ్ళు రెప్పవేయండి. కళ్ళు మూసుకుని దీర్ఘ శ్వాస తీసుకోండి. ఇలా చేయడం ద్వారా రిలాక్స్ గా ఉంటారు. పామింగ్ పామింగ్ కళ్ళకు సులభమైన వ్యాయామం. దీని కోసం, మీరు మొదట మీ అరచేతులను ఒకదానికొకటి రుద్దడం ద్వారా వేడెక్కించాలి. తరువాత మీ కళ్ళు మూసుకుని మీ అరచేతులను మీ కళ్ళపై ఉంచండి. తరువాత 5 నిమిషాల తర్వాత మీ చేతులను తొలగించండి. కళ్ళు తిప్పుతూ ఈ వ్యాయామం చేయడం చాలా సులభం. దీని కోసం, మీ కళ్ళను అటు ఇటు అంటే కళ్ళను కుడి నుంచి ఎడమ వైపుకు ఎడమ నుంచి కుడి వైపుకి కదిలించండి. తరువాత కళ్ళను పైకి క్రిందికి కదిలించండి. తరువాత వాటిని అపసవ్య దిశలో, సవ్యదిశలో కదిలించండి. ఇలా చేయడం వలన కంటి అలసటను తగ్గిస్తుంది. ముక్కు కొన వైపు చూస్తూ ముందుగా వెన్నెముకను నిటారుగా ఉంచి కూర్చోండి. తరువాత కళ్ళను నిటారుగా ఉంచి శ్వాస తీసుకోండి. భుజాలను విశ్రాంతి తీసుకోండి. అరచేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు నెమ్మదిగా కళ్ళను కదిలించి మీ ముక్కు కొన వైపు చూడటానికి ప్రయత్నించండి. మీ చూపులను కొంతసేపు స్థిరంగా ఉంచండి. తరువాత మీకు అసౌకర్యంగా అనిపించినప్పుడు, కళ్ళకు విశ్రాంతి ఇవ్వండి.

# వృద్ధాప్య ముంచుకొస్తుందా?

## రోజూ కాఫీ లాగించేయండి



నేటి ఒత్తిడితో కూడిన జీవితం కారణంగా చాలా మంది వృద్ధాప్యం కాస్త ముందుగానే ముంచుకొస్తుంది. 30-35 సంవత్సరాల వయస్సులోనే 40-50 లాగా కనిపించడం ఆందోళనకరంగా మారుతుంది. జీవనశైలి, ఒత్తిడి దీనికి ప్రధాన కారణం. ఇటువంటి పరిస్థితిలో అకాల వృద్ధాప్య నివారించాలంటే కొన్ని అలవాట్లు మార్చుకోవాలి. మరికొన్నింటిని అలవాటు చేసుకోవాలి.. మనలో చాలా మంది కాఫీ తాగే అలవాటు కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఇప్పుడు ఇదే అకాల వృద్ధాప్యాన్ని నివారించే బ్రహ్మాస్త్రం అని నిపుణులు అంటున్నారు. కాఫీ నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా వృద్ధాప్యాన్ని ఎదుర్కోవడానికి కూడా శక్తి వంతంగా ఉంటుందని అంటున్నారు. కాఫీ తాగడం ద్వారా, యవ్వనంగా కనిపించవచ్చని తాజా పరిశోధనల్లో తేలింది. యూరోపియన్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ కాఫీ తాగడం వల్ల అకాల వృద్ధాప్య ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఈ అధ్యయనం నెదర్లాండ్స్‌లో 55 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులపై చేయడం జరిగింది. ఈ వ్యక్తులకు ప్రతిరోజూ 2 నుంచి 4 కప్పుల కాఫీ అందించారు. అయితే కాఫీ తీసుకున్న వ్యక్తులలో శారీరక బలహీనత లక్షణాలు తగ్గుదల కనిపించడం పరిశోధకులు గుర్తించారు. ఇది వారి చర్మంలో తాజాదనం స్పష్టంగా కనిపించింది. కాఫీకి వృద్ధాప్యాన్ని నిరోధించే శక్తి ఉందని, ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వృద్ధాప్యాన్ని నివారిస్తాయని చెబుతున్నారు. ఇది కండరాలను రక్షించడంలో, జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటుందని చెబుతున్నారు. ఇవన్నీ వృద్ధాప్యంలో శారీరక క్షీణతను నివారించడంలో సహాయపడతాయి. మైక్రోబియల్ సెల్‌లో ప్రచురించబడిన మరొక పరిశోధన ప్రకారం.. కాఫీలోని కెఫిన్ కొన్ని కణాల జీవితకాలం పెంచుతుంది. ఐచీూ నష్టాన్ని సరిచేయడంలో సహాయపడుతుంది. పరిశోధకులు ఈస్ట్ కణాలపై నిర్వహించిన ప్రయోగంలో కణాలు ఇప్పటికే ఆరోగ్యంగా ఉంటే, కెఫిన్ ఆ కణాల జీవితకాలాన్ని పొడిగించగలదని కనుగొన్నారు. కానీ ఒక కణం ఐచీూ ఇప్పటికే దెబ్బతిన్నట్లయితే, కెఫిన్ దానిని మరింత దిగజార్చుతుందట. శరీర అంతర్గత స్థితి బాగా లేకుంటే, కాఫీ సరిచేయగల దానికంటే ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుంది. అందుకే ఈ విషయంలో కాఫీని కాస్త ఆచితూచి తీసుకోవడం మంచిది. మైక్రోబియల్ సెల్‌లో ప్రచురితమైన ఓ పరిశోధన నివేదిక ప్రకారం.. ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు 2 నుంచి 4 కప్పుల కాఫీ తాగడం మంచిదని చెబుతున్నారు. ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింప చేస్తుందట. కానీ కాఫీ తీసుకునే ముందు మీ శరీరంలో ఏదైనా సమస్య ఉంటే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# సాక్స్ లేకుండా షూస్ ధరిస్తున్నారా?



సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకునే అలవాటు ఉంటుంది. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

# పనిలో బద్ధకమా.. ఈ ఒక్క విటమిన్‌తో ఉత్సాహం ఉరకలేస్తుంది..



ఎంత మంచి ఆహారం తీసుకున్నా ఒంటికి పట్టదు. రోజూవారి పనులు కూడా సక్రమంగా చేసుకోలేం. ఎప్పుడూ దిగాలుగా ఉండటం.. జుట్టు రాలిపోవడం వంటివన్నీ విటమిన్ డి లోపించిందని తెలిపే సంకేతాలే. ఆరోగ్యానికి అత్యవసరమైన విటమిన్ డి లోపం, అది మన శరీరంపై చూపే ప్రభావాలు మన జీవితాన్నే మార్చేస్తాయి. శరీరంలో విటమిన్ డి తగినంత లేకపోతే అలసట, మూడ్ స్వింగ్స్, కండరాల నొప్పి వంటి సమస్యలు వస్తాయి. విటమిన్ డి లోపం భారతదేశంలో, ముఖ్యంగా మహిళలు, పట్టణ ప్రాంతాల వారిలో ఎక్కువ అని అధ్యయనాలు చెబుతున్నాయి. చాలామందికి లోపం ఉన్నట్లు తెలియదు. విటమిన్ డి ఎముకల బలం, కాల్షియం శోషణ, మానసిక స్థితిని నియంత్రించడం, కండరాల పనితీరు, రోగనిరోధక శక్తికి కీలకం. సూర్యరశ్మి దీనికి ప్రధాన సహజ వనరు. కానీ, ఆధునిక జీవనశైలి, కాలుష్యం, సన్‌స్క్రీన్ వాడకం దీని ఉత్పత్తిని అడ్డుకుంటాయి. విటమిన్ డి లోపం సూచనలు: దీర్ఘకాలిక అలసట, నీరసం, కండరాల బలహీనత, జుట్టు పలచబడటం, తరచుగా అంటువ్యాధులు, మతిమరుపు, ఎముకల నొప్పి ప్రధాన లక్షణాలు. సూర్యరశ్మి తక్కువగా తగలడం, కాలుష్యం, ముదురు రంగు చర్మం, సరైన ఆహారం లేకపోవడం, సన్‌స్క్రీన్ అధిక వినియోగం, కొన్ని ఆరోగ్య సమస్యలు లోపానికి కారణాలు. సూర్యరశ్మి: ప్రతిరోజూ ఉదయం 7-10 గంటల మధ్య 15-20 నిమిషాలు సన్‌స్క్రీన్ లేకుండా సూర్యరశ్మి శరీరాన్ని తాకేలా చూసుకోవాలి. సాయంత్రం 4 గంటల ఎండ వల్ల కూడా ఈ లోపం తీరుతుంది. ఆహారం: విటమిన్ డి సమృద్ధిగా ఉన్న ఆహారాలు తీసుకోండి. చేపలు (సాల్మన్, మాకెరెల్, సార్డిన్‌లు), గుడ్డు పచ్చసొన, బలవర్ధకమైన పాలు, పెరుగు, తృణధాన్యాలు, చీజ్, సూర్యరశ్మి తగిలిన పుట్టగొడుగులు, ఆవు పాలు లేదా సోయా పాలు, కాడ్ లివర్ ఆయిల్ (వైద్యుల సలహా మేరకు) వంటివి ఆహారంలో చేర్చుకోవాలి. శోషణ మెరుగుపడటం: విటమిన్ డి ఉన్న ఆహారాలను ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకోండి. ఒమేగా-3 వనరులను జోడించండి. ఆల్కహాల్, ప్రాసెస్ చేసిన ఆహారాలు తగ్గించండి. సూర్యరశ్మి, సరైన ఆహార ఎంపికలతో విటమిన్ డి లోపాన్ని సహజంగా పరిష్కరించడం వల్ల శక్తి, మానసిక స్థితి, ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడతాయి.

# వర్షపు నీరు తాగడం మంచిదేనా?



వర్షంలో తడవడం ఇష్టం ఉండని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది చాలా సంతోషంగా వర్షంలో తడుస్తూ గంతులేస్తారు. ఇంకొంతమంది అయితే ఏకంగా వర్షం నీరు తాగుతుంటారు. మరి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అసలు వర్షంలో తడవడం ఒకేకానీ, వర్షం నీరు తాగడం మంచిదేనా? దీని వలన లాభాలు ఉన్నాయా? నష్టాలు ఉన్నాయా అని. వర్షం నీరు చాలా శుభ్రంగా కనిపిస్తుంది. అంతే కాకుండా ఈ నీరు చాలా స్వచ్ఛమైనది అని చెబుతుంటారు. కానీ కొంత మంది వీటిని తాగొచ్చు అని చెబితే, మన పెద్దవారు మాత్రం అస్సలే వర్షం నీరు తాగకూడదని చెబుతారు. వర్షం నీరు స్వచ్ఛమైనే అయినప్పటికీ ఎందుకు తాగకూడదు అనే ప్రశ్న చాలా మందిలో మెదులుతుంటుంది. అయితే మంచినీరు ( స్వేదన జలం) ఆవిరి నుంచి తయారు అవుతుంది. అందువలన ఇది చాలా స్వచ్ఛమైన నీరు అంటారు. అంతే కాకుండా నీరు శుద్ధి జరగడం వలన వీటిలో మలినాలు నశించి, ఇవి శుభ్రంగా ఉంటాయి. అందుకే మంచినీరును చాలా మంది తాగుతుంటారు. అయితే వర్షపు నీరు కూడా మంచినీరు లాగానే కధా అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. ఎందుకంటే? మేఘాలు భూమిపై ఉన్న నీటిని ఆవిరి రూపంలో తీసుకుంటాయి. అందువలన ఈ వర్షపు నీరు కూడా మంచినీరే కదా? కానీ కొందరు వర్షం నీరు అపరిశుభ్రమైన నీరు అని ఎందుకు అంటారు అనే ఆలోచన వస్తుంది. అయితే మంచినీరు బహిరంగ ప్రదేశాలలో తయారు చేయబడనందున అవి సురక్షితమైన నీరు. కానీ వర్షం నీరు మేఘాలు, కణాల రూపంలో నీటిని స్వీకరిస్తుంది. ఆ సమయంలో అది నీటితో పాటు అనేక మలినాలను కూడా తీసుకెళు ్తందంట. ముఖ్యంగా దుమ్ము, మట్టి, %ూా2-చీూఇ% వంటి వాయువులు మరియు కీటకాలను మోసుకెళ్లి తిరిగి వస్తుంది. అదువలన వర్షం నీరు తాగడానికి పనికిరావు అంటున్నారు నిపుణులు. కొంత మంది వర్షం నీరు చూడటానికి చాలా శుభ్రంగా ఉంటాయని తాగుతుంటారు. కానీ ఎప్పుడూ అలా చేయకూడదు. వా టిని పరీక్షించిన తర్వాతే తాగాలి. ఎందుకంటే వాటిలో ఎక్కువ మలినాలు ఉంటాయి, ఇవి జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్‌కు కారణం అవుతాయంటున్నారు. ముఖ్యంగా మొదటి సారి కురిసే వర్షంలో తడవడం, ఆ నీటిని తాగడం అనేది అస్సలే మంచిది కాదంట. ఎందుకంటే? మొదటి సారి కురిసే వర్షపు నీరులో,వాతావరణం నుండి వచ్చే ధూళి ,కాలుష్య కణాలను ఎక్కువగా కలిగి ఉంటుందంట. ఇది శరీరంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందంట. అందుకే మొదటిసారి వర్షంలో తడవకూడదంటారు పెద్దలు.

# బట్టతలపై వెంట్రుకలు కావాలా..!



కొంత మంది వెంట్రుకలు తలపై ఊడి పోకుండా రకరకాల మందులు, ప్రయత్నాలు చేస్తారు. కానీ వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో బట్టతల ఒకటని ముందుగా గుర్తు పెట్టుకోవాలి. టీవీ ప్రకటనలు చూసి నూనెలు, మందులు, ఇంజక్షన్లు వాడినంత మాత్రాన జుట్టు రాదు. ఇలాంటి వారికి మీ ఇంటి పెరట్లోనే చక్కని పరిష్కారం ఉంది. బట్టతల.. యువతరానికి తీరని వేదన మిగుల్చుతుంది. చిన్నతనంలోనే బట్టతల కావడంతో అప్పుడే వృద్ధాప్యం వచ్చినట్టు ఆందోళన చెందుతేంటారు. ఆహారపు అలవాట్లు, విపరీతమైర కాలుష్యం, మానసిక ఆందోళనలు బట్టతలను తొందరగా తెచ్చిపెడుతాయని నిపుణులు అంటున్నారు. కొంత మంది వెంట్రుకలు తలపై ఊడి పోకుండా రకరకాల మందులు, ప్రయత్నాలు చేస్తారు. కానీ వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో బట్టతల ఒకటని ముందుగా గుర్తు పెట్టుకోవాలి. టీవీ ప్రకటనలు చూసి నూనెలు, మందులు, ఇంజక్షన్లు వాడినంత మాత్రాన జుట్టు రాదు. దీంతో కాలం గడిచేకొద్దీ, జుట్టు రాలిపోతూనే ఉంటుంది. ఫలితంగా అనతి కాలంలోనే బట్టతల దర్శనమిస్తుంది. అయితే ఇందుకు అరటి ఆకులు చక్కని పరిష్కారం చూపుతాయని నిపుణులు అంటున్నారు. అరటి ఆకులలో జుట్టుకు చాలా ప్రయోజనకరమైన పదార్థాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ముందుగా ఒక అరటి ఆకు తీసుకుని బాగా కడిగి, చిన్న ముక్కలుగా కట్ చేయాలి. అనంతరం అరటి ఆకును తలపై ఉంచి జుట్టు మూలాల వద్ద తేలికగా చేతులతో మసాజ్ చేయాలి. కొద్దిసేపు అలాగే మసాజ్ చేసి, ఆ తర్వాత కడగాలి. ఇలా చేస్తే వారం రోజుల్లోనే తలపై జుట్టు రాలడం ఆగిపోవడం మీరు చూస్తారు. చుండ్రు కూడా పోతుంది. మీ జుట్టు మూలాలు బలంగా మారుతాయి. జుట్టుకు మాత్రమే కాదు. అరటి ఆకులు చర్మానికి కూడా చాలా మేలు చేస్తాయి. అరటి ఆకులను శనగపిండిలో కలిపి ముఖానికి అప్లై చేయాలి. తర్వాత కొద్దిసేపు అలాగే ఉంచి గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోవాలి. వడదెబ్బకు వల్ల కమిలిపోయిన చర్మానికి ఇది చక్కని చికిత్స అందిస్తుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది.

# టియుడబ్ల్యుజె హెచ్ -143 ప్రెస్ క్లబ్
# మెడికవర్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**- 300 మందికి వైద్య సేవలు**

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్ ప్రశంసలు**

వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడలో టీయూడబ్ల్యూజే హెచ్%-%143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, మెడికవర్ హాస్పిటల్ సహకారంతో శుక్రవారం మహా లింగేశ్వర గార్డెన్స్‌లో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ శిబిరంలో సుమారు 300 మందికి బిపి, షుగర్, ఈసీజీ, 2డి ఈకో వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.

**- వైద్య సేవలు అందించినవారు:**

- డా. అనీష్ పబ్బ (కార్డియాలజిస్ట్), డా. లోకేష్ (జనరల్ ఫిజీషియన్), డా. రాకేష్ (ఆర్థోపెడిక్ సర్జన్). అవసరమైతే మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి



హాజరయ్యారు.

ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ

"ప్రెస్ క్లబ్, మెడికవర్ హాస్పిటల్ కలసి పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడేలా సేవలు అందించడం అభినందనీయం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి ప్రజల ఆరోగ్య భద్రతపై మా ప్రభుత్వం కట్టుబడి ఉంది"



అని అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ మాట్లాడుతూలి "ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన పరీక్షలు ఇక్కడ ఉచితంగా జరగడం ప్రజలకు మేలు చేసింది" అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెటింగ్ హెడ్ శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, మెడికవర్ సిబ్బంది,ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పార్ధసారథి ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**- గాల్ బ్లాడర్ నుంచి 131 రాళ్లు తొలగింపు**

**- కడుపునొప్పి తో ఆసుపత్రిలో చేరిక - 131 రాళ్లతో బయటకు**

**- పిత్తాశయం రాళ్లు చిన్న సమస్య అనుకుంటే పొరపాటే**

**- స్త్రీల వ్యాధుల నిపుణులు : డాక్టర్ పద్మలత**

వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన ఓ మహిళ తీవ్ర కడుపునొప్పితో వేములవాడ లోని పార్థసారథి నర్సింగ్ హోమ్‌ను ఆశ్రయించారు. వైద్యులు పరీక్షలు చేయగా పిత్తాశయం (గాల్ బ్లాడర్) లో రాళ్లు ఉన్నట్లు గుర్తించారు. శు క్రవారం లాప్రోస్కోపీ పద్ధతిలో జరిగిన శస్త్రచికిత్సలో గాల్ బ్లాడర్ తొలగించగా, మొత్తం 131 రాళ్లు బయటపడ్డాయి.

ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మలత మాట్లాడుతూ, "పిత్తాశయంలో రాళ్లు ఏర్పడటానికి అధిక బరువు,వ్యాయామం చేయకపోవడం,తగిన ఆహారపు అలవాట్ల లేమి ప్రధాన కారణాలు. మొదట్లో కడుపునొప్పి,వాంతులు,జీర్ణ సమస్యలతో మొదలై సమయానికి చికిత్స చేయకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది" అని హెచ్చరించారు.

**సూచనలు:**

- క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి
- అధిక బరువు పెరగకుండా జాగ్రత్త పడాలి
- కొవ్వు ఎక్కువగా ఉన్న



ఆహారం తగ్గించాలి
- పౌష్టికాహారం తీసుకోవాలి



- కడుపునొప్పి,జీర్ణ సమస్యలుంటే వెంటనే వైద్యులను సంప్రదించి, వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ పద్మలత ప్రజలకు సూచించారు

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా
# ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది

**- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**

**- బోయినిపల్లి మండలంలో సీసీ రోడ్లు ప్రారంభం**

**- స్థంభంపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండలకేంద్రంలో కొత్త సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం స్థంభంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి గ్రామం అభివృద్ధి చెందడం ప్రజా ప్రభుత్వం లక్ష్యం. ప్రజలకు మెరుగైన రహదారులు,




తాగునీరు,మౌలిక సదుపాయాలు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం"అని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ కార్యాలయంలో
# గాజా దాడుల నిరసనలు..

అమెరికాలోని వాషింగ్టన్‌లోని మైక్రోసాఫ్ట్ రెడ్‌మండ్ కార్యాలయంలో గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ ఉద్యోగులు రెండు రోజులుగా నిరసనలు చేపట్టారు. మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన సాంకేతికతను ఇజ్రాయెల్ సైన్యం దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ, సుమారు 35 మంది ఉద్యోగులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ నిరసనలు కంపెనీ యొక్క బాధ్యతాయుతమైన సాంకేతిక వినియోగం గురించి ప్రశ్నలను లేవనెత్తాయి, అలాగే కార్పొరేట్ నీతి మరియు రాజకీయ సమస్యలపై ఉద్యోగుల ఆందోళనలను హైలైట్ చేశాయి.నిరసనకారులు తమ డిమాండ్లను వ్యక్తం చేయడానికి ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం, రంగులు చల్లడం వంటి చర్యలకు పాల్పడ్డారు, దీనితో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మైక్రోసాఫ్ట్ యాజమాన్యం ఈ చర్యలను అసమ్మతిగా భావించినప్పటికీ, నిరసనకారులు తమ సాంకేతికత యుద్ధంలో వినియోగించబడుతున్న తీరుపై నైతిక ఆందోళనలను వ్యక్తం చేశారు. ఈ ఘటన సాంకేతిక కంపెనీలు తమ ఉత్పత్తుల వినియోగంపై ఎలాంటి నియంత్రణ కలిగి ఉండాలనే చర్చను మరింత తీవ్రతరం చేసింది.పరిస్థితి అదుపు తప్పడంతో స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని 18 మంది నిరసనకారులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ అరెస్టులు నిరసనకారుల ఉద్దేశాలను దెబ్బతీసినప్పటికీ, వారు




తమ డిమాండ్లను మరింత గట్టిగా వినిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటన సామాజిక మరియు రాజకీయ సమస్యలపై కార్పొరేట్ ప్రపంచంలో జరుగుతున్న ఉద్యమాలకు ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ నిరసనలు మైక్రోసాఫ్ట్‌తో పాటు ఇతర సాంకేతిక దిగ్గజాలను తమ ఉత్పత్తుల వినియోగం గురించి ఆలోచింపజేస్తున్నాయి. గాజా దాడులపై నిరసనలు కేవలం రాజకీయ వ్యక్తీకరణలకు మాత్రమే పరిమితం కాకుండా, సాంకేతికత యొక్క నైతిక బాధ్యతలపై విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. ఈ ఘటన భవిష్యత్తులో కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగుల ఆందోళనలను ఎలా నిర్వహిస్తాయి, సాంకేతికత యొక్క రాజకీయ పరిణామాలను ఎలా ఎదుర్కొంటాయి అనే అంశాలపై కీలక ప్రభావం చూపనుంది.

## కొత్తపల్లిలో ఆవుల కొట్టం పథకం ప్రారంభం
### భూమి పూజతో పనులు మొదలు



ఆదిలాబాద్, : నార్నూర్ మండలంలోని కొత్తపల్లి మల్కుగూడ గ్రామంలో శుక్రవారం ఆవుల కొట్టం పథకాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొట్టం నిర్మాణానికి జెఈ బాపూరావు, పంచాయతీ కార్యదర్శి చౌహాన్ నీరజ్ కలిసి భూమి పూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి దిగంబర్, రామేశ్వర్, సెడ్మకి ఆనందరావు, గోపాల్ రావు, హన్మంతరావు, తెలంగారావు తదితరులు పాల్గొన్నారు.

## దస్నాపూర్ కాలనీలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు

బోథ్, : ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ కాలనీలో అర్ధరాత్రి అమావాస్య సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేయడం కలకలం రేపింది. పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పటాలు వేసి ఈ పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున కాలనీవాసులు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఇది ఆకతాయిల పనా లేక నిజంగానే క్షుద్ర పూజలు చేశారా అనే దానిపై విచారణ జరుగుతోంది.

## జానపద కళాకారులకు
## అండగా నిలవాలని రాజలింగు విజ్ఞప్తి

ఖానాపూర్, : జానపద దినోత్సవం సందర్భంగా, ఆదర్శ కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజలింగు జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించి జానపద కళాకారులను కలిశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జానపద కళాకారులు ఉపాధి కోసం ఇబ్బందులు పడుతున్నారని, వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాట పల్లె జీవనానికి ప్రతిరూపమని, కళాకారులకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి
## ఎస్ఎఫ్ఐ పోరాటం

నిర్మల్, : మంచిర్యాల జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు జాత శుక్రవారం జన్నారం మండల కేంద్రానికి చేరుకుంది. స్థానిక ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. శ్రీకాంత్, ఈ. అభినవ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కనికారపు అశోక్, పోతు విజయశంకర్, బుచ్చయ్య, రాజన్న, అంబటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వమే
## అభివృద్ధికి సూచిక: దుర్గమ్మ లక్ష్మీనారాయణ

ముథోల్, : జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గమ్మ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ ఖాన్ శుక్రవారం జన్నారం మండలంలో ప్రభుత్వం చేపట్టిన ఉపాధి పనుల జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వమే అభివృద్ధికి సూచిక అని, ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ షరీఫ్, వైస్ చైర్మన్ పసివుల్లా పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌గా రజిత బాధ్యతలు



చొప్పదండి, : చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల తహసీల్దార్ కార్యాలయానికి నూతన తహసిల్దార్‌గా అంబటి రజిత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యంని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను అందజేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను త్వరగా పరిష్కరించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతన తహసిల్దార్‌కు సూచించారు.

## మోడల్ స్కూల్‌లో వంట గది
## నిర్మాణానికి భూమిపూజ

జగిత్యాల, : జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వంటగది నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మోడల్ స్కూల్లో వసతులు, విద్య బోధన, భోజన వసతి గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంఈవో గాయత్రి పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి
## దేవాలయంలో కుంకుమ పూజ

కోరుట్ల, : జగిత్యాల పట్టణ చింతకుంటలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని 60 మంది మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం నిర్వహించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఎంపికైన వారికి అమ్మవారి శేష వస్త్రం, మరొకరికి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనాలతో బహుకరించారు.



## హానెస్ట్‌గా తీసిన సినిమాలు అరుదుగా వస్తాయి..

'పరదా చాలా కొత్త కథ. తెలుగు సినిమాలోనే కాదు.. ఇండియన్ సినిమాలోనూ ఇది అరుదైన కథ. డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు ఒక ఛాలెంజ్‌గా అనిపించింది. ప్రీమియర్స్ చూసిన చాలామంది నేను కళ్లతోనే కాదు, బాడీ లాంగ్వేజ్, వాయిస్‌తో కూడా యాక్ట్ చేయగలనని అంటుంటే చెప్పలేనంత ఆనందమేసింది.' అని అనుపమ పరమేశ్వరన్ అన్నారు.

ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం 'పరదా'. ప్రవీణ్ కాండ్రేగుల దర్శకుడు. శ్రీనివాసులు పి.వి, శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మాతలు. అనుపమ విలేకరులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. 'ఒక యాక్టర్‌కి ఇలాంటి హానెస్ట్‌గా తీసిన సినిమాలు అరుదుగా దొరుకుతాయి. నేను ఎంతో కనెక్టయిన కథ ఇది. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. సెలబ్రేట్ చేసుకునే సినిమాలతో పాటు ఇలా ఆలోచింపజేసే సినిమాలు కూడా రావాలి. మేము నిజాయితీగా ఓ ప్రయత్నం చేశాం. ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారని నమ్మకంతో ఉన్నాం.' అని అనుపమ ఆశాభావం వెలిబుచ్చారు. 'పరదా' ఒక బోల్డ్ అటెంప్ట్ అనీ, ఈ సినిమా చూస్తున్నప్పుడు ఒక్క సెకండ్ ఆలోచించగలిగినా అది నేను సక్సెస్‌గా భావిస్తానని అనుపమ చెప్పారు. 'దర్శన, సంగీతలతో కలిసి నటించడం ఓ గొప్ప ఎక్స్‌పీరియన్స్.

గోపీసుందర్ సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలం. తప్పకుండా అందరికీ నచ్చే సినిమా 'పరదా''. అని అనుపమ పరమేశ్వరన్ అన్నారు.

## హొటల్‌కి రమ్మన్నాడు..

### యువ రాజకీయ నాయకుడిపై ప్రముఖ నటి లైంగిక ఆరోపణలు



మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ నివేదిక తర్వాత పలువురు తారలు తమకు ఎదురైన అనుభవాలను ఒక్కొక్కటికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి , మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓ యువ రాజకీయ నాయకుడి పై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హొటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ ఆరోపణలు చేసింది. అయితే, ఆ యువ నాయకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మంకూటిల్ గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది.



## చిరుత హీరోయిన్ నేహాశర్మ నయా యాంగిల్..

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ . ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. నేహా శర్మ పోస్ట్ చేసే గ్లామరస్ ఫోటోలు నెట్టింట ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తుంటాయి.కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ లీడింగ్ ఓటీటీ ప్లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి. మరి అజయ్ దేవ్‌గన్ టీం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.


## ఇక గిమ్మిక్కులు పని చేయవు



గత దశాబ్ద కాలంలో ఇండియన్ సినిమాలో చాలా తక్కువ సమయంలో ఎక్కడ లేని క్రేజ్ సంపాదించుకున్న దర్శకుడంటే లోకేష్ కనకరాజ్ అనే చెప్పాలి. అతను ఇప్పటిదాకా తీసిన సినిమాలు అరడజనే. తన తొలి చిత్రం 'మానగరం' ఓ మోస్తరుగా ఆడగా.. ఖైదీ, విక్రమ్ సినిమాలు బ్లాక్‌బస్టర్లు అయ్యాయి. మిగతా మూడు చిత్రాలూ నిరాశకు గురి చేశాయి. కానీ తనకు ప్రేక్షకుల్లో వచ్చిన హైప్ అంతా ఇంతా కాదు. ముఖ్యంగా 'విక్రమ్' సినిమాలో అతను పరిచయం చేసిన 'లోకేష్ సినిమాటిక్ యూనివర్స్' (ఎల్సీయూ) కాన్సెప్ట్ జనాలను వెర్రెత్తించేసింది. తన చివరి సినిమా 'లియో'కు, కొత్త చిత్రం 'కూలీ'కి మామూలు హైప్ రాలేదు. కానీ ఈ రెండు చిత్రాలూ ప్రేక్షకులను తీవ్ర నిరాశకు గురి చేశాయి. లోకేష్ తనపై పెట్టుకున్న అంచనాలను ఏమాత్రం అందుకోలేకపోయాడు. ప్రోమోలతో ఏదో భ్రమింపజేసి.. చివరికి సినిమాలో తుస్సుమనిపించేశాడు. 'కూలీ' చూశాక లోకేష్ మీద ప్రేక్షకులకు నమ్మకం బాగా సడలిపోయింది. తాము మోసపోయిన ఫీలింగ్ కలిగింది ఈ సినిమా చూస్తున్నపుడు. ఏ దర్శకుడైనా గిమ్మిక్కులు చేసి ఒకట్రెండుసార్లు మాత్రమే ప్రేక్షకులను మభ్యపెట్టగలడు. ఎక్కువసార్లు విషయం లేకుండా హడావుడి చేస్తే ప్రేక్షకులకు చిర్రెత్తుకొస్తుంది. రామ్ గోపాల్ వర్మ ఇలా చాలాసార్లు చేసి, తర్వాత అడ్రస్ లేకుండా పోయాడు. ఇప్పుడు ఆయన మంచి సినిమా చూసినా థియేటర్లకు వచ్చి జనం చూసే పరిస్థితి లేదు.

లోకేష్‌ను మరీ వర్మతో పోల్చలేం కానీ.. అతడికి 'కూలీ'తో డేంజర్ బెల్స్ మోగినట్లే. ఈసారి కేవలం ప్రోమోలతో హైప్ తీసుకురావడం.. లాజిక్ లేకుండా సినిమాలు మెప్పించడం సాధ్యం కాదు. 'కూలీ' తర్వాత అతను ముందు 'ఖైదీ-2' తీయాలనుకున్నాడు. ఆ సినిమానే తీస్తే కథ వేరుగా ఉండేది. కానీ రజినీ, కమల్ కలయికలో మల్టీస్టారర్ అంటున్నాడు. 'కూలీ' లాగే కాంబినేషన్ క్రేజ్‌తో ప్రేక్షకులను వెర్రి వాళ్లను చేయాలనుకుంటే లోకేష్ షాక్ తినక తప్పదు. ఈసారి గిమ్మిక్కులన్నీ వదిలేసి.. ఖైదీ, విక్రమ్ లాగా బలమైన కథతో సినిమా తీస్తేనే ప్రేక్షకుల నుంచి ఆమోదం లభిస్తుంది.

## విశ్వాసం పెంచిన విశ్వంభర



సరిగ్గా ఏడాది క్రితం టీజర్‌తో విపరీతమైన నెగటివిటీని మూటగట్టుకున్న విశ్వంభర ఏకంగా ఏడాది పాటు సైలెంట్ గా ఉండటం చిరంజీవికి ఎప్పుడూ ఎదురు కాని అనుభవం. విఎఫ్ఎక్స్ మీద ట్రోలింగ్ జరిగే స్థాయిలో కంటెంట్ ఇవ్వడంతో కొంత కాలం పాటు టీమ్ మౌనంగా ఉండిపోయింది. సోషల్ మీడియాలో కామెంట్స్ భరిస్తూ వచ్చింది. మెగాస్టార్ సైతం తప్పెక్కడ జరిగిందో గుర్తించి దానికి అనుగుణంగా మార్పులు చేయమని దర్శకుడు వశిష్ఠకు సూచించడంతో క్వాలిటీ పెరుగుతుందనే నమ్మకం ఫ్యాన్స్ లో కలిగింది. ఇవాళ నిమిషం పాటు ఉండే చిన్న గ్లిమ్ప్స్ ని చిరు పుట్టినరోజు సందర్భంగా వదిలారు. అసుర లక్షణాలున్న రాక్షసుడు ఒక జాతి వినాశనానికి పూనుకుంటే వాడి సమూహాన్ని ఎదిరించేందుకు వచ్చిన ఒక సాహసికుడు చరిత్రలో నిలిచిపోయేలా ఏం చేశాడనే థీమ్ ని వాయిస్ ఓవర్ తో వినిపించి కొన్ని విజువల్స్ చూపించారు. ఫస్ట్ షాట్లో పెద్ద తేలు మట్టి లో నుంచి బయటికి రావడంతో మొదలుపెట్టి చివరి షాట్ లో ఒక పెద్ద కన్నుని చిరంజీవి తన చేతిలో పట్టుకోవడం దాకా కొంచెం డిఫరెంట్ గా అనిపించింది.

ఈసారి చాలా తెలివిగా ఎఫెక్ట్స్ తక్కువగా అవసరమున్న సీన్లతో మాత్రమే గ్లిమ్ప్స్ ని కట్ చేశారు. మట్టిలో జరిగే ఫైట్ తాలూకు శాంపిల్స్ ని చూపించి ఆఖర్లో మెగాస్టార్ ని రివీల్ చేశారు. విడుదలకు ఇంకా చాలా టైం ఉంది కాబట్టి ఇంతకంటే ఆశించలేం కానీ తగ్గిపోయిన విశ్వాసాన్ని కొంచెం పెంచడంలో వశిష్ఠ సక్సెస్ అయ్యాడు. కాకపోతే ఇది చాలదు. దీనికన్నా ముందు రిలీజయ్యే మన శంకర వరప్రసాద్ గారు కోసం విశ్వంభరకు కొంత కాలం లో ప్రొఫైల్ మైంటైన్ చేయడం ఖాయం. అంతా బాగానే ఉంది కానీ ఎంఎం కీరవాణి బీజీఎమ్ లో కొంచెం మెరుపు తగ్గిందనిపిస్తుంది. ఫైనల్ స్కోర్ ఇది కాదు కాబట్టి ఇప్పుడే దాని మీద కామెంట్ చేయలేం టెక్నికల్ గా సాలిడ్ కంటెంట్ ఉన్న నమ్మకాన్ని కలిగించిన విశ్వంభరని మళ్ళీ కొత్త అప్డేట్స్ ఫిబ్రవరి నుంచి ఎక్స్ పెక్ట్ చేయొచ్చు.

## సమంత గ్యాప్ వెనుక కథేంటి



థియేటర్లో సమంతని చూసి రెండేళ్లు గడిచిపోయాయి. ఖుషి తర్వాత మళ్ళీ దర్శనం జరగలేదు. శుభంకు నిర్మాత కాబట్టి ఏదో చిన్న క్యామియో చేసింది కానీ దాని వల్ల కలిగిన ప్రయోజనం పెద్దగా లేదు. ఇంత గ్యాప్ తీసుకోవడం గురించి సామ్ స్పందించింది. గ్రాజియా ఇండియా అనే ఫ్యాషన్ మ్యాగజైన్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు సంగతులు పంచుకుంది. ఆరోగ్యం మీద ఎక్కువ దృష్టి పెట్టడం వల్లే నటించడం తగ్గించుకున్నానని, సంవత్సరానికి అయిదు సినిమాల్లో నటించడం కన్నా అందరికీ గుర్తుండిపోయే గొప్ప పాత్రలు చేయడం ముఖ్యమని గుర్తించినట్టు చెప్పుకొచ్చింది. సామజిక సేవ గురించి ప్రస్తావించింది. నలుగురు మెచ్చుకునే మంచి పనులు చేసే స్థాయికి చేరుకున్నందుకు సంతోషంగా ఉందంటున్న సమంతా ప్రస్తుతం రక్త్ బ్రహ్మండ్ అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రాజ్ అండ్ డికె పర్యవేక్షణలో ఇది రూపొందుతోంది. ఏవో ఆర్థిక కారణాల వల్ల ఆగిపోయిందనే ప్రచారం జరిగింది కానీ అలాంటిదేమి లేదని ఇటీవలే ప్రొడ్యూసర్లు క్లారిటీ ఇచ్చారు. అయితే షూట్ తిరిగి మొదలయ్యింది లేనిది ఇంకా నిర్ధారణ కాలేదు. రెండు వందల కోట్లకు పైగా బడ్జెట్ ని నెట్ ఫ్లిక్స్ దీని మీద ఖర్చు పెడుతోం ది. ఇది కాకుండా మా ఇంటి బంగారం అనే సినిమాని సామ్ గతంలోనే ప్రకటించింది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించొచ్చు. ఇవి తప్ప సమంతా ఇంకే కమిట్ మెంట్స్ ఇవ్వలేదు. రామ్ చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేస్తుందనే ప్రచారం గాసిప్ గానే మిగిలిపోయింది.

అమెజాన్ ప్రైమ్ నిర్మించిన సిటాడెల్ వెబ్ సిరీస్ నిరాశ పరచడంతో సామ్ కొంత బ్రేక్ తీసుకుంది. రాజ్ తో కలిసి ఎక్కువ తిరగడం గురించి పలు పుకార్లకు రెక్క లు వచ్చిన నేపథ్యంలో వాటి గురించి సమంత స్పం దించడం లేదు. నాగచైతన్యతో విడాకులు తీసుకున్నాక లైఫ్ పార్ట్ నర్ గా తిరిగి ఎవరిని ఎంచుకుంటుందనే దాని మీద ఇంకా సస్పెన్స్ తొలగలేదు. ఏదో ఒక రూపంలో మీడియా ద్వారా యాక్టివ్ గా ఉండటం మాత్రం సమంత ప్రత్యేకతని చెప్పాలి.

## 'ఆత్మ కథ' ప్రారంభమైంది



జెమిని సురేష్, అఖిలనాయర్ జంటగా రూపొందుతున్న చిత్రం 'ఆత్మకథ'. వారాహి ఎంటర్టైన్మెంట్ ప్రైవేటు లిమిటెడ్ బ్యానర్ పై శ్రీనివాస్ గుండ్రెడ్డి రచన, దర్శకత్వంలో తెరకెక్కుతోంది. సోమేశ్వరరావు నిర్మాత.ఈ చిత్ర స్క్రిప్ట్‌ను నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్, జెమిని కిరణ్ చేతుల మీదుగా చిత్ర బృందం అందుకోగా, కెమెరా స్విచ్ ఆన్ చేశారు. జెమిని సురేష్ తల్లి జెమిని సుబ్బలక్ష్మి క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జెమిని సురేష్ మాట్లాడుతూ, 'నటుడిగా నా 18 సంవత్సరాల కల నేడు నెరవేరబోతుంది. ఓ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను' అని తెలిపారు.

'నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్‌కి, ప్రొడ్యూసర్‌కి, జెమిని సురేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు' అని నటి అఖిల చెప్పారు. దర్శకులు శ్రీనివాస్ గుండ్రెడ్డి మాట్లాడుతూ,'నేను ఇప్పటికే ఒక హిందీ, నాలుగు కన్నడ చిత్రాలకు, అలాగే ఒక తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించాను. ఈ చిత్రంలో జెమిని సురేష్, సమ్మెట గాంధీ రెండు స్తంభాలు వంటి వారు' అని చెప్పారు. 'నేను గ్రేడ్ 6 చదువుతున్నాను. నేను ఇప్పటికే ఐదు వాయిద్యాలను ప్లే చేస్తున్నాను. ఎన్నో సంగీత కోర్సులు కూడా నేర్చుకున్నాను. నాకు అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు థ్యాంక్స్' అని సంగీత దర్శకులు శ్రేయాస్ అన్నారు.బలగం విజయలక్ష్మి, చిన్ను, ధనరాజ్, తగుబోతు రమేష్, నూకరాజు, గుర్రపు విజరు కుమార్, డి. సుదర్శన్ రెడ్డి, బాబా శంకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడు: ఎం.వి.గోపీ, ఎడిటర్: రాఘవేంద్ర రెడ్డి

## గంజాయి రహిత తెలంగాణ లక్ష్యం దిశగా కృషి చేద్దాం

- క్రీడలతో స్నేహభావం ,వ్యక్తిత్వ వికాసం
- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



వేములవాడ (ప్రశ్న న్యూస్) "క్రీడలు స్నేహభావం,వ్యక్తిత్వ వికాసం,శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలిగించడమే కాకుండా స్నేహభావాన్ని పెంపొందిస్తాయి" అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడ పట్టణంలోని నాంపల్లిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అర్బన్ మండల స్థాయి క్రీడా పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఆయన ప్రసంగంలో ముఖ్యాంశాలు:**

**యువతకు సందేశం:** "క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి. సమాజంలో సన్మార్గంలో నడిచే దిశగా యువతను ప్రోత్సహించాలి."

**డ్రగ్స్ నిర్మూలన:** "ముఖ్యమంత్రి లక్ష్యాన్ని అనుసరించి రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మార్చేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. వ్యసనబారిన పడిన వారికి కౌన్సెలింగ్ అందించాలి."

**భవిష్యత్ క్రీడా ప్రణాళికలు:** "2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి పతకాలు సాధించే లక్ష్యంతో క్రీడా జ్యోతి పాలసీ రూపొందిస్తోంది. గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం."

**ప్రాంతీయ అభివృద్ధి:** "మన ప్రాంతానికి గర్వకారణంగా ఐదుగురు విద్యార్థులు క్రీడా పాఠశాలల్లో ఎంపిక అయ్యారు. వేములవాడలో మినీ స్టేడియం పనులు జరుగుతున్నాయి. మర్రిపల్లిలో ఐదు ఎకరాల్లో క్రీడా మైదానం ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని వెల్లడించారు.

## గణేష్ నవరాత్రోత్సవాలలో భద్రతా చర్యలు తీసుకోవాలి

- గణేష్ మండప నిర్వాహకులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన
- ఉత్సవాలను సురక్షితంగా,అగ్ని ప్రమాదాల రహితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- వేములవాడ అగ్నిమాపక అధికారి : ఎన్. అనిల్ కుమార్



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం, రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పట్టణంలోని పలు గణేష్ మండపాల నిర్వాహకులకు గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని, శుక్రవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేములవాడ అగ్నిమాపక అధికారి ఎన్. అనిల్ కుమార్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండపాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కనెక్షన్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ఓపెన్ వైర్లు ఎక్కడా ఉండకూడదని, మండే వస్తువులను దీపాల దగ్గర ఉంచరాదని నిర్వాహకులకు తెలిపారు. అదేవిధంగా, మండపాల్లో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని సూచించారు.పట్టణంలో గణేష్ ఉత్సవాలు సురక్షితంగా, ప్రమాద రహితంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులకు, ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## మానవత్వాన్ని మరోసారి చాటుకున్న "అమ్మ అనాథ వృద్ధాశ్రమం" నిర్వాహకులు

- బతికుండగానే స్మశానంలో వదిలిన వృద్ధురాలు ఇకలేరు
- వృద్ధాశ్రమంలో రాజవ్వ మృతి
- బంధువుల నిర్లక్ష్యం - వృద్ధాశ్రమం తుది సంస్కారం
- మానవ సేవమాధవ సేవ నినాదం తో సేవలందిస్తున్న నిర్వాహకులు : గడ్డం తిరుమల - శ్రీనివాస్




తంగళ్లపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,తంగళ్లపల్లి మండలం, ఓబులాపూర్ గ్రామంలోని "అమ్మ అనాథ వృద్ధాశ్రమం"లో గురువారం సాయంత్రం రాజవ్వ (73) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఆశ్రమం నిర్వాహకులు గడ్డం తిరుమల - శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి : బతికుండగానే స్మశానంలో వదిలిపెట్టిన ఆ వృద్ధురాలు రాజవ్వ (73) చివరి క్షణం వరకు మానవత్వం కోసం పోరాడింది. మర్రిపల్లి గ్రామానికి చెందిన రాజవ్వ, పెళ్లి తర్వాత భర్తను వదిలి తల్లి ఇంట్లోనే నివసిస్తూ తంగళ్లపల్లి పద్మనగర్‌లో పారిశుద్ధ్య కార్మికురాలిగా ఎక్కువకాలం పనిచేసింది.గత సంవత్సరం ఆరోగ్యం క్షీణించడంతో, బంధువుల విభేదాలు తారాస్థాయికి చేరి ఆమెను సజీవంగానే స్మశానంలో వదిలిపెట్టారు. ఆ ఘటనపై పత్రికలో వార్త ప్రచురితమవడంతో, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గాంధీ ఆసుపత్రిలో చికిత్స అందించారు. తరువాత పోషణ బాధ్యత తీసుకోవడానికి బంధువులు నిరాకరించడంతో, ఓబులాపూర్ గ్రామంలోని "అమ్మ అనాథ వృద్ధాశ్రమం"లో నిర్వాహకులు గడ్డం తిరుమల - శ్రీనివాస్ ఆశ్రయం కల్పించారు.సంవత్సరంపాటు ఆరోగ్యంగా గడిపిన రాజవ్వ, గత వారం అనారోగ్యానికి లోనై గురువారం (21-08-2025) సాయంత్రం 6 గంటలకు కన్నుమూశారు. ఈ విషయాన్ని బంధువులకు, జిల్లా సంక్షేమ అధికారికి, తంగళ్లపల్లి ఎస్సైకి, గ్రామ కార్యదర్శికి సమాచారం అందించారు. శుక్రవారం వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో రాజవ్వ అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని, మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో వృద్ధులకు సేవలు అందిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గడ్డం కృష్ణవంశీ, దిలీప్‌కుమార్, గడ్డం పురుషోత్తం,కనకమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది, రాజవ్వ మేనల్లుడు తిరుపతి, మర్రిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు."ఆఖరి వరకు ఆశ్రయం ఇచ్చింది మానవత్వమే" అని కార్యక్రమంలో పాల్గొన్న వారు భావోద్వేగంతో తెలిపారు.

# భారీగా పెరుగుతున్న టమోటా



**హైదరాబాద్** టమోటా ధరలు మరోసారి పైచూపు చూస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో టమోటా ధర విపరీతంగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజుల క్రితం కిలో రూ.20 నుంచి 30 వరకు ఉండగా.. ఇప్పుడు హోల్‌సేల్ మార్కెట్‌లో రూ.60 నుంచి 70కి అమ్ముడవుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు నష్టం వాటిల్లడంతో సప్లై తగ్గి ఈ ఆకస్మిక ధర పెరుగుదలకు కారణమైనట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు వచ్చే టమోటాల పరిమాణం సాధారణ ఇన్‌ఫ్లోలో సగం కంటే తక్కువగా ఉందని.. దీని వల్ల కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.వర్షాలు కొనసాగి సప్లై సమస్యలు పరిష్కారం కాకపోతే.. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని రిటైలర్లు హెచ్చరిస్తున్నారు. పెరుగుతున్న ఖర్చులు ఇప్పటికే గృహ బడ్జెట్‌లను దెబ్బతీస్తున్నాయి.

అనేక కుటుంబాలు రోజువారీ ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయి. ముఖ్యంగా పేద, మిడిల్ క్లాస్ వర్గాలు.. పెరుగుతున్న కూరగాయల ధరలతో మరింత వర్రీ అవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు టమోటా సరఫరాలో జాప్యం కూడా సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని టమోటాలు విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో కిలోకు రూ.50?60 వరకు అమ్ముడవుతుండగా.. ఇతర జిల్లాల్లో ధర రూ.35 నుంచి 45 మధ్య ఉంది.

## నేటి నుంచే శంషాబాద్ లో ఐసిఎన్ అతిపెద్ద శరీర దృఢత్వ పోటీలు

- డెక్కన్ అప్రైజింగ్ 2025 హైదరాబాద్ ఆతిథ్యం
- హైదరాబాదుకు ప్రపంచ ప్రమాణాలతో మాదక ద్రవ్యరాహిత ఫిట్నెస్ పోటీలకు ఆహ్వానం
- ఐ సి ఇన్ ఇండియా, ఐసిఎల్ యు ఏ ఈ అధ్యక్షుడు డెక్కన్ అప్రైసింగ్ నిర్వాహకులు జే ఆచార్య







రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్) 23, 24 తేదీల్లో ఐసిఎన్ అతిపెద్ద సహజ శరీర దృఢత్వం పోటీలు డెక్కన్ అఫ్ రైసింగ్ 2025 కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వని ఉందని ఐ సి ఎన్ ఇండియా, ఐసిఎన్ యూఏఈ అధ్యక్షుడు డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో ఎస్సార్ క్లాసిక్ కన్వెన్షన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జే ఆశ్చర్య మాట్లాడుతూ ఈవెంట్ ఇదే కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో 400 మందికి పైగా అత్లేట్లు దేశ విదేశాల నుంచి హాజరుకానున్నారని, ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్ కు వెల్వర్స్ ప్రజెంట్ పార్ట్నర్ గా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈవెంట్ కు ప్రత్యేక ఆకర్షణగా న్యాచరల్ ఫిట్నెస్ మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. వివిధ వయసు విభాగాలు కేటగిరీలలో బాడీ బిల్డింగ్ ఫిట్ ఫ్యాషన్ ఫిట్నెస్ మోడలింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజర్ల పోటీలు ఉన్నాయని తెలిపారు. భారతదేశాన్ని మక్కాఫ్ నేచురల్ ఫిట్నెస్ గా నిలబెట్టడమే మా లక్ష్యం అని హైదరాబాద్కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్యరహిత ఫిట్నెస్ పోటీలను తీసుకువస్తున్నామని తెలిపారు. అత్తిలిట్లకు అంకితభావం అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. విభిన్న కేటగిరి పోటీలలో మెన్ ఫిజిక్ క్లాసిక్ ఫిజిక్ బాడీ బిల్డింగ్ మహిళల కోసం బికినీ ఫిగర్ ఫిట్నెస్ మోడల్ స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయని తెలిపారు. వీటికి తోడు ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజ్ విత్ ఫ్యాషన్ వంటి ప్రజాధరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్నెస్ గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని అన్నారు. ఈ వేదికపై ఐసీఎల్ ప్రోస్ అంతర్జాతీయ ఛాంపియన్లు ఫిట్నెస్ సైకాన్లు లైఫ్ స్టైల్ ఇన్ఫ్లుఅన్సర్లు స్టార్ అత్యులేటర్ తో పాటు అభ్యాసకు అత్తిలిట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఐసిఎన్ సర్టిఫైడ్ అంతర్జాతీయ జడ్జిలు కఠినమైన యాంటీ డొపింగ్ ప్రోటోకాల్ అమలు చేయనున్నారని అన్నారు. ఈ ఈవెంట్ ను అత్యధిక ఎల్ఈడి స్టేజ్ ప్రొడక్షన్ ద్వారా గ్లోబల్ స్థాయిలోని నేచురల్ ఫిట్నెస్ అభిమానులకు ప్రదర్శించనున్నామని తెలిపారు. ఇది అత్తిలిట్లకు ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది అన్నారు. మూడు రోజుల ఈవెంట్లో 22వ తేదీ 400 మందికి పైగా రిజిస్ట్రేషన్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరుగుతుందని, 23, 24 తేదీలలో ప్రధాన పోటీలు జరుగుతాయని తెలిపారు. వివిధ విభాగాలలో గెలుపొందిన వారిని సత్కరించనున్నామని ఈ పోటీలకు ఐసీఏ ఇండియా చానల్స్ ద్వారా రిజిస్టర్ చేసిన నేచురల్ అథ్లెట్లకి అనుమతి ఉందన్నారు అర్హత పొందడానికి అథ్లెట్లు ఐసిఎల్ యాంటీ డొపింగ్ నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో వేసే ఆక్సిజన్ టెస్టులు ఇన్ సీజన్ ఈవెంట్ టెస్టింగ్ తప్పనిసరిగా ఉంటాయని తెలిపారు. సమావేశంలో ఐసి అని ఇండియా హెడ్ జడ్జితోయ్ కాంట్ లీవ్ బెల్ వర్డ్స్ సహా వ్యవస్థాపకుడు ఆదిత్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో పనుల జాతరలో అంగన్వాడీ భవనానికి ఉపాధి హామీ నిధుల నుంచి 20 లక్షల పనులకు శంకుస్థాపన,జడ్పిహెచ్ఎస్ రామడుగులో మరుగుదొడ్ల కొరకు ఉపాధి హామీ నిధుల నుంచి 4 లక్షల పనులకు శంకుస్థాపన, కేసారంలో అంగన్వాడి భవనానికి ఉపాది హామీ నిధుల నుంచి 20 లక్షల కొరకు శంకుస్థాపన, బేలియా తండాలో ప్రైమరీ స్కూల్ కు ప్రహరీ గోడ నిర్మాణానికి ఉపాధి హామీ నిధుల నుంచి 15 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పనుల జాతరలో 22 గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది ప్రతి గ్రామంలో ఒక కార్యక్రమం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ దర్పల్లి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన అప్పటి పిసిసి అధ్యక్షుడు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందాలని పనుల జాతరతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, జెసిబి శీను, ఎంపీడీవో లక్ష్మారెడ్డి ఎమ్మార్వో శాంత, ఏఈ బాలాజీ, సెక్రెటరీ శ్రీహరి, చైర్మన్ రావుజి, జగన్, సుబ్బారావు, కేసారం సెక్రెటరీ చైతన్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలూరు రాజు, విడిసి చైర్మన్ భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## "జర్నలిస్టులు నిజాన్ని వెలికితీసే కలం యోధులు"

- మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు : నర్సయ్య
- బోయినిపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన రేషన్ డీలర్ల సంఘం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలో ఇటీవల కొత్తగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శుక్రవారం బోయినిపల్లి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు నర్సయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులకు శాలువాలు కప్పి, మిఠాయిలు అందజేశారు. సన్మాన కార్యక్రమం అనంతరం రేషన్ డీలర్ల సంఘం మండలాధ్యక్షులు నర్సయ్య.మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాలను వెలికితీసే కలం యోధులు, "జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు. ప్రజల సమస్యలు, నిజాలు వెలుగులోకి రావడానికి జర్నలిస్టుల పాత్ర కీలకంగా ఉంటుంది. పక్షపాతం లేకుండా ప్రజా సమస్యలను వెల్లడించడం ద్వారానే ప్రజా విశ్వాసం నిలుస్తుంది. మీరు చేస్తున్న సేవలు అపారమైనవి. మీరు ఎల్లప్పుడూ సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు రేషన్ డీలర్లు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో శాంత



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం కేశారం గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ శాంత, అంగన్వాడి సూపర్వైజర్ సరిత, యం పి డి ఓ లక్ష్మారెడ్డి లు కలిసి అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలతో ఇక్కడ పరిస్థితి ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఖాళీ ఉన్న ప్రదేశంలో కూరగాయలు ప%శీ%డిస్తున్నామని టీచర్అన్నారు.చాలా మంచి పని చేస్తున్నారని ఆమెను అభినందించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎసిపి బాల శ్రీనివాస్ అవినీతికి అంతం లేదా.?

**ఫిర్యాదులు చేసిన స్పందన ఉండదు మామూళ్లు ఇస్తే చాలా.?**

**మల్కాజిగిరి సర్కిల్ లో అక్రమ నిర్మాణాల జాతర**

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్న ఏసిపి**

**ఏసీపీ అవినీతితో మల్కాజిగిరి సర్కిల్ ఆదాయాన్ని కోల్పోతున్న ప్రభుత్వం**

**అవినీతి అధికారుల పై చర్యలకు జంకుతున్న కమిషనర్ కర్ణన్, సిసిపి శ్రీనివాస్**

**రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు**

**ఎసిపి, సెక్షన్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది చేతివాటం, నిబంధనలకు పాతర**





మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగమునందు ఏసీపీలు ఎంత అవినీతి చేస్తే అంత పేరు ప్రఖ్యాతలు రావడంతో పాటు ఉన్నత అధికారుల ఆశీర్వాదం కూడా పుష్కలంగా లభిస్తుంది. జిహెచ్ఎంసి పూర్తిగా అవినీతిమయంలో మునిగి తేలుతుంది. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులకు ఉన్నత అధికారులు మద్దతుగా ఉంటూ వాళ్ల వాటాలు వాళ్ళు తీసుకొని అవినీతి పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు చాలా ఉన్నాయి. ఇక మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన బాల శ్రీనివాస్ అవినీతికి అంతం లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలు, అక్రమ అంతస్తులు, అక్రమ షెడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఈయన అవినీతిని చిత్రగుప్తుడు కూడా రాయలేడేమో అన్నట్లుగా మారింది పరిస్థితి. మల్కాజిగరి సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ అనుమతులతో వాణిజ్య భవనాల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కొందరు ఏసిపి బాల శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది అండదండలతో ఈ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని,దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలీ, గౌతంనగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్, వినాయక్ నగర్, నేరేడ్‌మెట్ డివిజన్ల పరిధిలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఈ అక్రమ నిర్మాణాలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. గృహ నిర్మాణాలకు అనుమతులు పొంది, వాణిజ్య సముదాయాలుగా మార్చేస్తున్నారు. జీ ప్లస్ వన్, జీ ప్లస్ టూ అంతస్తులకు అనుమతులు తీసుకుని, అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్, అధికారులు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వెనుక కొందరు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఏసిపి ప్రమేయం ఉన్నట్లు స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాల్సిన ఏసీపి బాల శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్, సిబ్బంది మామూళ్ల మత్తులో జోగుతున్నారని, అందుకే ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా నామమాత్రపు చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ చేతులు దులుపుకుంటున్నారని, పారదర్శకత ఎక్కడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వ ఆదాయానికి గండి..

రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలకు పన్నుల విధానంలో చాలా వ్యత్యాసం ఉంటుంది. కమర్షియల్ భవనాలకు ఆస్తి పన్ను, ఇతర రుసుములు చాలా అధికంగా ఉంటాయి. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహించడం వలన ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఈ లెక్కన ఏటా కోట్ల రూపాయల పన్నును ప్రభుత్వం, జిహెచ్ఎంసి కోల్పోతోంది. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చివేయడంతో పాటు, వందశాతం జరిమానా విధించే అధికారం మున్సిపల్ అధికారులకు ఉంది.

కానీ మల్కాజిగిరి సర్కిల్‌లో ఈ నిబంధనను ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి ఇదే అక్రమార్కులకు అలుసుగా మారింది. డిప్యూటీ కమిషనర్ ఎసిపి బాల శ్రీనివాస్ అవినీతి దందా రోజు రోజుకు భారీగా పెరిగిందని ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఏసీపి బాల శ్రీనివాస్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను గుర్తించి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో, ఈ అక్రమ కట్టడాల జాతర యదేచ్ఛగా కొనసాగుతూనే ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్'

**- పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా పోర్టల్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న 'నైపుణ్యం పోర్టల్'ను దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ నెలలో ఈ పోర్టల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు పోర్టల్ పనితీరు, దాని లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి పోర్టల్ డెమోను పరిశీలించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సమగ్రమైన పోర్టల్ లేదని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో 'నైపుణ్యం పోర్టల్'ను అనుసంధానించాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలు, న్యాక్, సీడాప్‌లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీని ద్వారా ఏటా సుమారు 50 వేల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలు కలుగుతుందని వివరించారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఇదే సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేశారు. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి, వారి చదువుకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

# ఉచితాలతో పేదరికం అంతమవ్వుతుందా.?

**- గత పదేండ్ల కాలంలో ఉచితాలతో ఎంత మంది ధనికులైయ్యారు**

**- ఉచిత పథకాలతో లబ్దిపొందేది పేదలేనా.?**

**- గత ప్రభుత్వంలో 29 లక్షల పెన్షన్లు 44 లక్షలకు పెంచడంతో పేదరికం పెరిగిందా - తగ్గిందా.?**

**- ఆబివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పణతోనే రాష్ట్రాభివృద్ది**




హైదరాబాదు (ప్రశ్న న్యూస్) గత పాలకుల అనాలోచిత వైఖరి, ఆర్థిక క్రమశిక్షణా లోపంతో తెలంగాణ రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో పైన పటారం లోన లోటారంగా నడుస్తుంది. అప్పు చేసి పప్పు కూడు అన్నట్లు అప్పులు చేస్తు, ప్రభుత్వ భూములు అమ్ముతు, అధికారం నిలబెట్టుకోవడం కోసమే ఇస్తా రాజ్యాంగ ఉచిత పథకాలు, పింఛన్లు, రుణమాఫీ, దళిత బంధు, కల్యాణలక్ష్మి, మహలక్ష్మి, బీసీలకు లక్ష ఆర్థిక సహాయం లాంటి పథకాలు ప్రవేశపెడుతున్నారనేది జగమెరిగిన సత్యం. ప్రజల దగ్గర పన్నుల రూపంలో తీసుకున్న డబ్బులను ప్రభుత్వం అభివృద్ధికి మౌళిక సదుపాయాల కల్పనకు ఖర్చు పెట్టకుండా, కేవలం ఓట్లే లక్ష్యంగా ఉచిత పథకాలను ఎరవేసి అధికారం నిలబెట్టుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరం. ఇలాగే కొనసాగితే రాష్ట్రం దివాళా తీయడమే కాక అభివృద్ధి కుంటుపడుతుంది. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రం అప్పుల పాలు ఎందుకు అయింది. ఈ అప్పులు తీర్చేది ఎవ్వరనేదానిపై ఆలోచిస్తే, పన్నుల రూపంలో ప్రజలు కట్టాల్సిందే, గత ప్రభుత్వం చేసిన 5 లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ. 1860 కోట్లు మిత్తి కడుతుండడం గమనార్హం.

## - పాలకులు తప్ప ప్రజలు బాగుపడ లేదు

నిజానికి ఈ ఉచిత పథకాల వల్ల కొందరే లాభపడ్డారన్నది అందరికి తెలిసిన విషయమే.మరి ఓట్లు దండుకునే కుట్రలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత పథకాల వలన ఎంత మంది పేదలు దనవంతులయ్యారనే గణాకాలు ప్రభుత్వం ఎందుకు విడుదల చేయడం లేదు అనేది ప్రధానం. ఉదాహరణకు రైతు బంధు వలన కేవలం భూస్వామ్య కుటుంబాలే బాగుపడుతుండగా పేద రైతులకు ఎంత మేరకు ఉపయోగముందో గ్రహించాలి. గత ప్రభుత్వంలో 29 లక్షల మందికి ఇచ్చే పెన్షన్లను మన పాలకులు 44 లక్షల మందికి ఇస్తున్నం అంటున్నారు. మరి పేదరికం పెరిగిందా లేక తగ్గిందనేది అంతుచిక్కని ప్రశ్న. అభివృద్ధితో ఆర్థిక వనరులను పెంచడం, ఉపాధి కల్పనే పేదరిక నిర్మూలనకు సరైన మార్గాలు. అలాగే ప్రతి వ్యవస్థలో మౌలిక వసతులు కల్పించి ఇండ్లు లేని నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇంటిస్థలాలను ఇస్తు వాటిని అమ్మకుండా కొనకుండా ఉత్తర్వులు ఇస్తే కొంత వరకు సమంజసంగా ఉండేది, కానీ డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తున్నామంటు గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం అవి పేద లబ్ధిదారులకు అందకమందే శిథిలావస్థకు చేరడం దురదృష్టకరం. ఈ పరిస్థితికి కారణం లబ్ధిదారుల సంఖ్య ఎక్కువ ఉండటంతో వ్యతిరేకత వస్తుందని ప్రారంభించకపోవడం ముఖ్యకారణం. నిజానికి ఇలాంటి ఉచిత పథకాలు ప్రజలకు తాత్కాలిక ప్రయోజనాన్ని మాత్రమే ఇస్తాయి. తెలంగాణలో పేదల బతుకులు మారుతాయని స్వరాష్ట్రం కోసం పోరాడితే వచ్చిన తెలంగాణలో రాజకీయ నాయకులు తప్పా ఎవరు బాగుపడలేదు. వారు అనుభవిస్తున్నదంతా ప్రజల సొమ్మే. ఒక్కొక్క నాయకుడు దగ్గర వేయిల, లక్షల కోట్ల అక్రమ సొమ్ము దాగి ఉంది అంటే అతిశయోక్తి కాదు. కొంతమంది నాయకులు అయితే ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేసి కోట్ల అక్రమ సొమ్ము గడించారు అధికారాన్ని అడ్డం పెట్టుకొని. ఒకప్పుడు రాజకీయ నాయకుడంటే ప్రజా సేవకుడిగా భావించే వారు కానీ ప్రస్తుతం అవినీతి అక్రమాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రజా ప్రతినిధులు ఒక వ్యాపారస్తుడిగా మారిపోయారు.

# వనస్థలిపురం సబ్-రిజిస్ట్రార్‌పై అవినీతి నిరోధక శాఖ చర్యలు

**- ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం లక్ష రూపాయల లంచం డిమాండ్**

**- రూ.70 వేలు తీసుకుంటుండగా పట్టుబడిన ప్రైవేట్ టైపిస్టు**

**- అధికారి ఆదేశాలతోనే డబ్బు తీసుకున్నట్టు వెల్లడి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు ఓ అవినీతి అధికారి చిక్కారు. ఆస్తి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసిన వనస్థలిపురం సబ్-రిజిస్ట్రార్ ఎస్. రాజేష్ కుమార్ ఏసీబీ వలలో చిక్కుకున్నారు. ఆయన తరఫున ఒక ప్రైవేట్ వ్యక్తి డబ్బు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఓ ఫిర్యాదుదారుడి ఆస్తి రిజిస్ట్రేషన్ పని చేసిపెట్టేందుకు సబ్-రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ లక్ష రూపాయలు లంచంగా డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు.

దీంతో రంగంలోకి దిగిన అధికారులు పక్కా ప్రణాళికతో నిందితుడిని పట్టుకునేందుకు వలపన్నారు. లంచం డబ్బులో మొదటి విడతగా రూ.70,000 ఇవ్వాలని సబ్-రిజిస్ట్రార్ సూచించారు. ఈ మొత్తాన్ని నాగోల్‌లో నివాసముంటున్న కె. రమేష్ అనే ప్రైవేట్ దస్తావేజు లేఖరి కార్యాలయంలోని టైపిస్టుకు అందజేయాలని చెప్పారు. బాధితుడు శుక్రవారం రమేష్‌కు డబ్బు ఇస్తుండగా, అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. సబ్-రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ ఆదేశాల మేరకే తాను ఈ డబ్బును స్వీకరించినట్లు రమేష్ అంగీకరించడంతో, ఇద్దరినీ అధికారులు అరెస్ట్ చేశారు.

# ముడుపులు ఇచ్చుకో..అక్రమ కట్టడాలు కట్టుకో

**- రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల అవినీతిలో పెద్ద మార్పు**

**- రోజురోజుకీ తగ్గుతున్న రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదాయం పట్టించుకోని ఉన్నత అధికారులు**

**- రోజురోజుకీ జవాబు దారి తనం కోల్పోతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోని పాలకులు**

**- ప్రభుత్వ పాలకులు ఎన్ని హెచ్చరికలు ఇచ్చినా అధికారుల్లో మార్పు లేదంటున్న ప్రజలు**





నాగారం(ప్రశ్న న్యూస్) మున్సిపల్ శాఖలో అధికారుల అవినీతి తీవ్రస్థాయికి చేరింది. ప్రజల ఫిర్యాదులపై స్పందించడం మానేసి సెటిల్మెంట్లకు తెగబడ్డారు అధికారులు ఇంకేముంది ప్రభుత్వ ఆదాయానికి పూర్తిగా గండిపడుతుంటే పాలకులు మాత్రం నిమ్మకు నేరేతనట్లు వ్యవహరిస్తున్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయని తెలిపిన ఎలాంటి స్పందన లేకపోవడంలోని ఆంతర్యం ఏంటో తెలియడంలేదని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నాగారం మునిసిపల్ పరిధిలో రోజు రోజుకి పాత భవనాలపై కొత్త అంతస్తులు వేస్తున్నారని ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారని నాగారం మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వానికి రావాల్సిన సొమ్ములను ప్రభుత్వానికి జమ చేస్తూ నిరంతరం పబ్లిక్ సర్వెంట్ గా పనిచేసే అధికారులే భారీగా అవినీతికి పాల్పడుతున్నారని అలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంకు గల కారణాలేంటి అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పనితీరు రోజురోజుకు మారుతుందని సొంత ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని వాళ్లకు రావాల్సిన ముడుపులు ఇస్తే ఎలాంటి అక్రమ నిర్మాణాలు కట్టుకోవచ్చని ఈ అక్రమ కట్టడాలను చూస్తేనే అర్థమవుతుందని తెలుస్తుందన్నారు. అధికారుల పనితీరు మూడు పువ్వులు ఆరుకాయలుగా విరజిల్లుతుందని ముడుపులు ఇచ్చుకో బహుళ అంతస్తులు కట్టుకో అన్న నినాదంతో బహుళ అక్రమ అంతస్తులు అక్రమ కట్టడాలు కడుతుంటే చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మధ్యకాలంలో బహుళ అంతస్తుల పేరుతో పాత భవనాలపై కొత్త భవనాలు కడుతున్నారని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వానికి ఎలాంటి రుసుము చెల్లించకుండా స్థానికంగా ఉన్నటువంటి అధికారులను కలిసి లంచాలు ఇస్తే సరిపోతుందని ఉన్నత అధికారులు వస్తారా చూస్తారా వాళ్లు ఏసీ గదిల నుండి కదలరు అని అన్న దానితో స్థానికంగా ఉన్నటువంటి అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముడుతున్నాయని అందుకే బహుళ అక్రమ కట్టడాలు రోజురోజుకీ పెచ్చుమీరుతున్నాయని అక్రమ కట్టడాలను చూస్తేనే అర్థమవుతుందని స్థానిక ప్రజలు తెలిపారు. నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అక్రమ కట్టడాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని చూస్తాము, చేస్తాము నోటీసులు ఇస్తాము అంటూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఈ అక్రమ బహుళ కట్టడాల పై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారా లేదా అని వేచి చూడాలి.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588